RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 52 | బుధవారం 19 - 3 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 52 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 19 WEDNESDAY MARCH 2025 PAGES : 8 Rs :2-00




## స్వయంగా వడ్డించనున్న చంద్రబాబు



అమరావతి: తిరుమలలో భక్తుల రద్దీ నెలకొంది. సోమవారం నాడు 70,824 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 25,674 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 3.84 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది.వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 25 కంపార్ట్‌మెంట్లు భక్తులతో నిండిపోయాయి. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి 12 నుంచి 14 గంటల సమయం పట్టింది. కంపార్ట్‌మెంట్లు, క్యూ లైన్లల్లో ఉన్న వారికి టీటీడీ సిబ్బంది అన్నప్రసాదం, మజ్జిగ, మంచినీరు, అల్పాహారాన్ని పంపిణీ చేశారు.ఈ నెల 30వ తేదీన తెలుగు సంవత్సరాది ఉగాది పండగ. శ్రీ విశ్వావసు నామ ఉగాది పండగను అత్యంత వైభవంగా నిర్వహించడానికి టీటీడీ అధికారులు చర్యలు తీసుకుంటోన్నారు. అదే రోజున వేలాదిమంది భక్తుల సమక్షంలో శ్రీవారి ఆలయంలో ఉగాది ఆస్థానాన్ని శాస్త్రోక్తంగా చేపట్టనున్నారు.కాగా- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నెల 20వ తేదీన తిరుమలకు రానున్నారు. ఈ మేరకు ఆయన పర్యటన ఖరారైంది. భార్య భువనేశ్వరి, కుమారుడు, మంత్రి నారా లోకేష్, కోడలు నారా బ్రాహ్మణి, మనవడు దేవాన్ష్‌తో కలిసి తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామివారి దర్శనానికి రానున్నారాయన.ఈ నెల 20వ తేదీన సాయంత్రం తిరుమలకు చేరుకుంటుంది చంద్రబాబు కుటుంబం. పద్మావతి అతిథి గృహంలో బస చేస్తుంది. ఆ మరుసటి రోజు అంటే 21వ తేదీన తెల్లవారు జామున చంద్రబాబు, ఆయన కుటుంబ సభ్యులు శ్రీవారి సేవలో పాల్గొననున్నారు. ఆ రోజున- మనవడు దేవాన్ష్ పుట్టినరోజు కావడమే.21వ తేదీన దేవాన్ష్ పుట్టినరోజు కావడం వల్ల ఆ ఒక్కరోజు తిరుమల శ్రీవారి భక్తుల భోజనానికి అయ్యే మొత్తం ఖర్చును చంద్రబాబు భరించనున్నారు. దీనికి అవసరమైన ఒకరోజు మొత్తం ఖర్చు 44 లక్షల రూపాయలను టీటీడీ శ్రీవేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్ట్‌కు విరాళంగా అందించనున్నారు. ఈ సందర్భంగా తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో భక్తులకు అన్నప్రసాదం వడ్డించనున్నారు.

# ఔరంగజేబు సమాధి తొలగింపు అల్లర్లు

## మహారాష్ట్రలో అధికార, విపక్షాల రచ్చ..!



న్యూఢిల్లీ : బాలీవుడ్ చిత్రం ఛావా విడుదల తర్వాత మహారాష్ట్రలో మెఘల్ చక్రవర్తి ఔరంగజేబు సమాధి తొలగించాలంటూ వస్తున్న డిమాండ్ల నేపథ్యంలో రెండు వర్గాల మధ్య అల్లర్లు చెలరేగాయి. నాగ్ పూర్ లో భజరంగ్ దళ్ నేతలు చేశారని చెబుతున్న ఓ పనితో ఈ అల్లర్లు చెలరేగినట్లు ప్రచారం జరుగుతోంది. ఇది కాస్తా మహారాష్ట్ర అసెంబ్లీలో అధికార మహాయుతి, విపక్ష మహా వికాస్ అఘాడీ పార్టీల మధ్య మాటల యుద్ధానికి కారణమవుతోంది.నాగ్ పూర్ లో చెలరేగిన అల్లర్లు ముందస్తు ప్రణాళికలో భాగంగా జరిగిన కుట్రేనంటూ మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్, డిప్యూటీ సీఎం ఏక్ నాథ్ షిండే ఆరోపించారు. అల్లర్ల సందర్భంగా కొందరు భారీగా రాళ్లు రువ్వారని, పోలీసుల్ని గాయపర్చారని, పోలీసులపై దాడుల్ని సహించేది లేదని సీఎం ఫడ్నవీస్ తెలిపారు. ముస్లిం వ్యక్తుల నుంచి వచ్చిన ఫిర్యాదుల్ని కూడా నమోదు చేసుకున్నట్లు ఆయన అసెంబ్లీలో వెల్లడించారు.ఓ వర్గం ప్రజల్ని టార్గెట్ చేసుకునే ఈ అల్లర్లు జరిగాయని డిప్యూటీ సీఎం ఏక్ నాథ్ షిండే ఆరోపించారు. దేశభక్తి కలిగిన ముస్లింలు ఔరంగజేబును సమర్థించబోరన్నారు. ఆయన్ను సమర్థించే వారంతా దేశద్రోహులన్నారు. ఔరంగజేబు ఎవరు, ఆయనేమైనా సన్యాసా ? ఏవైనా మంచి పనులు చేశాడా అని షిండే ప్రశ్నించారు. ప్రజలు ఛత్రపతి శంభాజీ చిత్రాన్ని చూడాలని, ఆయన చరిత్రను తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. మరోవైపు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ మాత్రం ప్రజలు పుకార్ల నమ్మకుండా సంయమనం పాటించాలన్నారు.శివసేన నేత ఆదిత్య థాక్రే అల్లర్లపై స్పందిస్తూ.. నాగ్ పూర్ ను మణిపూర్ లా మార్చాలని ప్రభుత్వం చూస్తో ందన్నారు. ఇలాంటి వాతావరణంలో మణిపూర్ లో పర్యాటక రంగం అటకెక్కిందని, ఇప్పుడు ఇక్కడా అలాంటి పరిస్థితులు వచ్చేలా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో అభివృద్ధిని అటకెక్కించేందుకు బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం చేస్తున్న కుట్రగా దీన్ని ఉద్ధవ్ సేన నేత ఉద్ధవ్ థాక్రే అభివర్ణించారు.

## అసెంబ్లీలో అరకు కాఫీ స్టాల్ ప్రారంభం...



అమరావతి: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో అరకు కాఫీ స్టాల్ ప్రారంభించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ కార్యక్రమంలో పాల్గొని, సరదాగా గడిపారు.అరకు కాఫీకి విస్తృత ప్రాచుర్యం కల్పించేందుకు చంద్రబాబు ప్రభుత్వం గట్టిగా కృషి చేస్తోంది. ఇప్పటికే పార్లమెంటులో అరకు కాఫీ కేఫ్ ఏర్పాటుకు మార్గం సుగమం అయింది. తాజాగా, ఏపీ అసెంబ్లీ ఆవరణలోనూ అరకు కాఫీ స్టాల్‌ను ఏర్పాటు చేశారు. ఇవాళ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు అసెంబ్లీలో అరకు కాఫీ స్టాల్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీఎం, డిప్యూటీ సీఎం మధ్య సరదా క్షణాలు చోటుచేసుకున్నాయి. చంద్రబాబు స్వయంగా కాఫీ కప్ అందించగా... పవన్ చిరునవ్వుతో స్వీకరించారు. చంద్రబాబు తదితరులు ఈ స్టాల్ లో ఉంచిన పలు అరకు కాఫీ ఉత్పత్తులను కూడా ఆసక్తిగా పరిశీలించారు.

## కేంద్రం, ఏపీ ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు నోటీసులు



న్యూఢిల్లీ : కృష్ణా నదీ ప్రాజెక్టుల అంశంపై తెల ం గాణ రాష్ట్రం దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు ఈరోజు విచారించింది. రెండు వారాల్లో కౌంటర్ దా ఖలు చేయాలని కేం ద్ర ప్రభుత్వం, ఆం ధ్రప్ర దేశ్ ప్రభుత్వానికి నోటీ సులు జారీ చేసింది. జ స్టిస్ అభయ్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. కౌంటర్లు దాఖలైన వారం రోజుల్లో రిజాయిండర్ ఫైల్ చేయాలని కూడా ఆదేశించింది.కృష్ణా నది ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నోటిఫికేషన్‌ను తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది.తెలంగాణ అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తూ నీటిని వాడుకుంటోందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ మేరకు తెలంగాణ, ఏపీ ప్రభుత్వాలు దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది.

## ఈ నెలాఖరు నాటికి వాట్సాప్ ఈ-గవర్నెన్స్‌లో 300 రకాల సేవలు: మంత్రి నారా లోకేశ్



అమరావతి: కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చాక తీసుకు వచ్చిన వాట్సాప్ ఈ-గవర్నెన్స్ విధాన ంపై మంత్రి నారా లోకేశ్ స్పందిం చారు. వాట్సాప్ ఈ-గవర్నెన్స్ ద్వారా 200 రకాల పౌరసేవలు అందిం చగలు గుతున్నామని, సర్టిఫికెట్ల జారీ ఎంతో సుల భంగా మారిం దని తెలిపారు. మార్చి నెలా ఖరు నాటికి 300 పౌరసేవలు అందిం చాలని లక్ష్యంగా నిర్దేశిం చుకున్నా మని చెప్పారు. గతంలో చంద్రబాబు పౌరసేవలను ఈ-సేవగా మార్చి ప్రజలకు వద్దకు పాలన తీసుకువెళ్లారని తెలిపారు. తాను గతేడాది నిర్వహించిన యువగళం పాదయాత్ర ద్వారా, రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పూర్తిగా అర్థం చేసుకున్నానని వెల్లడించారు. ప్రభుత్వం నుంచి సేవలు అందుకోవాలంటే గతంలో ప్రజలు చేతులు కట్టుకుని నిల్చోవాల్సిన పరిస్థితి ఉండేదని అన్నారు. ఈ పద్ధతి కాకుండా, సులభతరంగా పౌరసేవలు అందిం చాలని నిర్ణయిం చామని... అందులో భాగంగా వాట్సాప్ ఈ-గవర్నెన్స్ తీసుకువ చ్చామని మంత్రి నారా లోకేశ్ వివరించారు.

## ఏపీలో 50 ఏళ్లకే పెన్షన్ పై మంత్రి కొండపల్లి కీలక ప్రకటన..



అమరావతి: ఏపీ శాసనమండలిలో మరో కీలక అంశం నేడు ప్రస్తావనకు వచ్చింది. పెన్షనర్ల తగ్గింపు, 50 ఏళ్లకే పెన్షన్ హామీపై వైసీపీ సభ్యులు కూటమి ప్రభుత్వానికి ప్రశ్నలు సంధించారు. ఈ క్రమంలోనే వారి ప్రశ్నలపై మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పందించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు 50 ఏళ్లకే రూ. 4 వేల చొప్పున పెన్షన్ ఇచ్చేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని వెల్లడించారు. గత ప్రభుత్వం వెయ్యి రూపాయలు పెన్షన్ పెంచడానికి ఐదేళ్లు టైమ్ తీసుకుంటే.. కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన వెంటనే వెయ్యి రూపాయలు పెంచామని గుర్తు చేశారు. ప్రస్తుతం అనర్హుల పెన్షన్లనే తొలగిస్తున్నామని క్లారిటీ ఇచ్చారు.ప్రస్తుతం 60 ఏళ్ల వయసు, ఆపై దాటిన వారికి సామాజిక పెన్షన్లు అందుతున్నాయి. అయితే 50 ఏళ్లు దాటిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రూ 4 వేలు పెన్షన్ అందిస్తామని నాడు ఎన్నికల సమయంలో చంద్రబాబు హామీ ఇచ్చారు. అందుకోసం అర్హులైన నిరుపేదలు అందరికీ సామాజిక భద్రతా పించనులు అందేలా చూసేందుకై మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటుకు కూడా కృషి చేశారు. ఈ క్రమంలోనే పలువురు అనర్హులు పెన్షన్లు అందుకు ంటున్నట్లు అధికారులు గుర్తించారు. దాంతో జిల్లాల వారీగా వీరి లెక్కలను ప్రభుత్వం సేకరించింది. అర్హత లేకపో యినా పెన్షన్లు అందుకుంటున్న వారిని గుర్తించి పెన్షన్లను తొల గిస్తున్నారు.రాష్ట్రంలో 50 నుండి 60 ఏళ్ల మధ్య ఉన్న వారు దాదాపు 15 లక్షలుగా ఉన్నట్లు గుర్తించారు. అయితే వారికి పింఛను అందజేసే విధానం పైన ఒక కార్యాచరణ రూపొందించాలని ముఖ్యమంత్రి ఇప్పటికే నిర్దేశించారు. ఇందు కోసం అధికారులు, మంత్రులకు కూడా బాధ్యతలు కేటాయించారు. ఇక ఇప్పుడు మంత్రి ప్రకటనతో త్వరలోనే రాష్ట్రంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు 50 ఏళ్లకే రూ. 4 వేల చొప్పున పెన్షన్ ఇవ్వడం గ్యారంటీ అని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.అంతకు ముందు వైసీపీ అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్రంలో 53 లక్షల మందికి పెన్షన్‌లు ఉన్నాయని.. కానీ కూటమి సర్కారు అధికారంలోకి వచ్చే సమయానికి 65 లక్షలకు పెన్షన్లు పెంచామని.. వైసీపీ ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ తెలిపారు. యాభై ఏళ్లకే పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి.. ప్రభుత్వం వచ్చి 10 నెలలు గడుస్తున్నా ఇంతవరకూ ఏ ప్రతిపాదన చేయలేదని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పేరొన్నారు.

## మరోసారి విజయసాయి రెడ్డికి సీఐడీ నోటీసులు

అమరావతి: కాకినాడ సీ పోర్టు, సెజ్ కు సంబంధించి అక్రమంగా వాటాలను బదిలీ చేసుకున్నారన్న ఆరోపణలపై మాజీ ఎంపీ విజయసాయిరెడ్డిపై సీఐడీ విచారణ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే విజయసాయిని సీఐడీ అధికారులు ఓసారి ప్రశ్నించారు. తాజాగా ఆయనకు మరోసారి నోటీసులు పంపించారు. మార్చి 25న తమ ఎదుట విచారణకు హాజరు కావాలని మంగళగిరి సీఐడీ పోలీసులు ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. గత బుధవారం నాడు విజయసాయిరెడ్డిని బెజవాడ సీఐడీ కార్యాలయంలో దాదాపు 5 గంటల పాటు ప్రశ్నించారు. మరోసారి విచారణకు రావాల్సి ఉంటుందని ఆ సమయంలోనే విజయసాయికి సీఐడీ అధికారులు స్పష్టం చేశారు. కాకినాడ సీ పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ అధిపతి కేవీ రావు ఫిర్యాదుతో నమోదైన కేసులో విజయసాయి, మరో నలుగురు నిందితులుగా ఉన్నారు. ఇందులో విజయసాయి ఏ2గా ఉన్నారు.

# పోలింగ్ కేంద్రాల పరిధిలో 1,200 లకు మించి ఓటర్లు ఉండరాదనే నిబంధనలను ఉల్లంఘించారాదు.: జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 18 : ఓటర్లు అధికంగా ఉన్న పోలింగ్ కేంద్రాల విభజనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చెప్పారు. పోలింగ్ కేంద్రాల విభజనపై రాజకీయ పార్టీల నాయకులు, ఎన్నికల అధికారులతో స్థానిక కలెక్టరేట్లో మంగళవారం ఆయన సమావేశం నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో 1,200 లకు మించి ఓటర్లు ఉండరాదనే నిబంధనలను ఉల్లంఘించారాదని కలెక్టర్ చెప్పారు. 1,200 కు పైగా ఓటర్లు ఉంటే మరొక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఎన్నికల కమీషన్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల విభజన ప్రక్రియకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. బాపట్ల జిల్లాలో 12,91,415 ఓటర్లు ఉన్నారన్నారు. అందులో 6,29,578 మంది పురుష ఓటర్లు ఉండగా, 6,61,756 మంది మహిళ ఓటర్లు ఉన్నారని, మిగిలిన 81 మంది ఇతర ఓటర్లు అన్నారని వివరించారు. జిల్లా వ్యాప్తంగా 1,510 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. 1,100 ఓటర్లు లోపు అన్న పోలింగ్ కేంద్రాలు 1,270 ఉన్నాయన్నారు. 1,101 ఓటర్లకు మించిన పోలింగ్ కేంద్రాలు జిల్లాలో 250 ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించామన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల నాటికి ఓటర్ల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో ఒక వెయ్యికి మించి ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలన్నింటిని గుర్తించి విభజించ డానికి ప్రణాళికలు రూపొందించాలన్నారు. అలాగే రెండు కిలోమీటర్లకు మించి పోలింగ్ కేంద్రం ఓటర్లకు దూరంగా ఉండరాదన్నారు. వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ ఎన్నికల అధికారులు బాధ్యతతో విధులు నిర్వర్తించాల్సి ఉందన్నారు. రాజకీయ పార్టీల నాయకులతో ప్రతినెల నియోజకవర్గం, జిల్లా స్థాయిలో సమావేశాలు నిర్వహించాలన్నారు. ఓటర్ల నుంచి వచ్చిన దరఖాస్తులను అధికారులు తక్షణమే పరిశీలించి, వాటికి పరిష్కారం చూపాలని కలెక్టర్ ఆదేశించారు. ఓటు హక్కు కొరకు జనవరి నుంచి ఇప్పటివరకు 2,399 దరఖాస్తులు రాగా, 382 పెండింగ్లో ఉన్నాయన్నారు. దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. అధికారులు స్పృహతో పని చేయాలని హెచ్చరించారు. జిల్లాలో 319 మంది ఓటర్లు విదేశాల్లో ఉంటున్నారని చెప్పారు. 2,187 మంది వివిపి ఓటర్లు ఉండగా, దివ్యాంగ ఓటర్లు 14,551 మంది ఉన్నారని చెప్పారు. 4,532 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని వివరించారు. ప్రతి ఓటరుకు ఆధార్ అనుసంధానం చేయాలన్నారు. ఆధార్ అనుసంధానంలో 1.92 లక్షల ఓట్లు పెండింగ్లో ఉన్నాయని చెప్పారు. తక్షణమే పూర్తి చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. బి ఎల్ ఓ లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు షేక్ ....షఫీ, బిజెపి నాయకులు రామకృష్ణ, సిపిఎం నాయకులు గంగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు డి రవికుమార్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు బాలాజీ, బి.ఎస్.పి నాయకులు కోటేశ్వరరావు, టిడిపి నాయకులు షేక్ గౌస్ బాషా, వైసిపి నాయకులు ఐ మాల్యాద్రి, జనసేన నాయకులు శివ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.





# రజకులకు సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి

**భీమవరం)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 25 లక్షల మంది రజక జనాభా నివసిస్తున్నారని, భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు పూర్తవుతున్న రజకులు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఇప్పటికీ అణచి వేతకు గురవుతున్నారని, లిరజక వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కార మార్గాలుబిబిబి ప్రభుత్వ విధానాలులి తదితర అంశాలపై చర్చించుటకు జరుగుచున్న ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం, నేటికీ కూడా సమాజంలో రజకుల పట్ల చిన్నచూపు కొనసాగుతున్నది ఈ కూటమి ప్రభుత్వం వెంటనే వివిధ ప్రజా సంఘాలు కుల సంఘాలతో చర్చించి రజకులకు సామాజిక రక్షణ చట్టం వెంటనే ఏర్పాటు చేయాలని వృత్తి చెరువుల పైన రజకులకే పూర్తి హక్కు కల్పించాలని. 50 సంవత్సరాలు పూర్తయిన రజకులకు పెన్షన్ సౌకర్యం ఏర్పాటు చేయాలని. జీవో నెంబర్ 26 ప్రకారం వివిధ ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న దోబీ పోస్టులు భర్తీ చేసి మా కుటుంబాల్లో ఉన్న యువతీ యువకులకు ఉపాధి కల్పించాలని, పట్టణ సిటీ కేంద్రాల్లో మోడరన్ ధోబి గాడ్స్ ఏర్పాటు చేయాలని. ఇస్త్రీ వృత్తి చేస్తున్న రజకులకు 200 యూనిట్లు ఉచిత కరెంటు ఇవ్వాలని ఈ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము, రాష్ట్ర ఏడవ మహాసభలను జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నూరు భాస్కరయ్య కోరుతున్నామని చెప్పారు ఈరోజు సంఘం జిల్లా కార్యదర్శి మడక రాజు అధ్యక్షతన జరిగిన చర్చే వేదిక భీమవరం మున్సిపల్ పట్టణ పరిధిలోని పెరటం పేరంటాలమ్మ చెరువు రజక కమ్యూనిటీ హాల్ లో జరిగిన ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం సమస్యలు చర్చించారు సంఘ రాష్ట్ర కమిటీ సభ్యులతో పశ్చిమగోదావరి జిల్లా నాయకులు పట్టణ నాయకులు వివిధ ప్రజా సంఘాల నాయకులు చర్చ వేదికలో పాల్గొని విలువైన సూచనలు సలహాలు ఇచ్చారు, ఈ సందర్భంగా ఎం భాస్కరయ్య మాట్లాడుతూ ఏప్రిల్20- 21 తేదీల్లో జరిగే సంఘం రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ ఈ చర్చా వేదిక కొనసాగిస్తున్నామని తెలియజేశారు, ఈ మహాసభలో మూడు సంవత్సరాల కాలంలో జరిగిన కార్యక్రమాలు ఉద్యమాల సమీక్షించుకొని. నిర్వహిం చిన కార్యక్రమాలను. భవిష్యత్తు కార్యాచరణ రూపొందిం చుకొను టకు ఈ మహాసభలు దోహదప్డుతాయని వారు పేర్కొన్నారు.రజక వృత్తిదారులపై దాడులు దౌర్జన్యాలు అక్రమ కేసులు గ్రామ సాంఘిక బహిష్కరణలు నేటికీ కొనసాగు తున్నాయని, రజక వృత్తి నిర్వహణ గ్రామీణ ప్రాంతాలలో అంతరించడం, నేడు పట్టణీకరణ అభివృద్ధి చెందు తూ అపార్ట్మెంట్ నిర్మాణం పెరగడం ,ఈ నేపద్యంలో రజక వృత్తిదారులు పట్టణ ప్రాంతాలకు ఉపాధి నిమిత్తం వలస వెళ్లడం పట్టణాలలో అపార్ట్మెంట్ వాచ్మెన్- కమ్- ఇస్త్రీదారులుగాను మరియు కార్పొరేట్ పెట్టుబడి దారులైన ప్రైవేట్ కాంట్రాక్టర్ నెలకొల్పిన డ్రై క్లీనింగ్ షాపులవద్ద రజకులు కూలీలుగా జీవనం సాగిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రజక అభివృద్ధి సంక్షేమ కార్పొరేషన్ కు విధివిధానాలు రూపొందించకపోవడం బడ్జెట్ లో కేటాయించిన నిధులను రజకుల అభివృద్ధి సంక్షేమానికి ఖర్చు చేయకుండా ఆ నిధులను ఇతర అవసరాలకు మళ్లించడం వలన రజకుల స్థితిగతులు నేటికీ దుర్భరంగా మారిన పరిస్థితుల పై వారు ఆవేదన వ్యక్తం చేశారు . రాష్ట్రవ్యాప్తంగా రజక వృత్తిదారులు కార్మికులు ఉద్యోగ యువత మహిళలు అందరి సమస్యలను ఈ మహాసభలందు చర్చించి రాబోయే కాలంలో చేపట్టాల్సిన కార్యక్రమాలను రూపొందిం చుకొని ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి పట్టణంలో ఏప్రిల్ 20 -21 తేదీలలో రెండు రోజులు పాటు ఈ మహాసభలు నిర్వహణ కొనసాగుతుందని వారు పేర్కొన్నారు .డాక్టర్ ఎన్టీటి పిఎస్ వారి బి వన్ ఆడిటోరియం గ్రౌండ్ నందు ఏప్రిల్ 20వ తేదీ మధ్యాహ్నము మూడు గంటలకు బహిరంగ సభ నిర్వహించి మరియు రాష్ట్రవ్యాప్తంగా హాజరైన ప్రతినిధు లతో 21వ తేదీ ప్రతినిధుల సభ నిర్వహించి రజక మహాసభలందు సమస్యలపై చర్చించడం భవిష్యత్తు కార్యాచరణ రూపొందించు కోవడం జరుగుతుందని వారు పేర్కొన్నారు .ఈ మహాసభలు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా ,పట్టణ ,గ్రామ ప్రాంతాలలోని ప్రతి రజక కుటుంబానికి ప్రచారం నిర్వహిస్తూ చైతన్య పరచడం జరుగుతుందని వారు పేర్కొన్నారు.ఈ మహాసభలో జయప్రదం కొరకు ఏర్పాటు చేసిన పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు , మడక రాజు, రాయల మాల కొండయ్య, , ఆవుల మంద రవణమ్మ , యండమూరి నాగేంద్ర పి అర్జున్ రావు , అమ్మా రావు,,వె ంకటేశ్వ రరావు , కొమ్మరపురి అప్పారావు, తలుపురి నవీను, జైను బాల రాజు, పాలకోడేరు సుబ్బారావు, చిటుకుల సురేష్, పాల్గొన్నారు .

# మహిళలకు అండగా "శక్తి మొబైల్ యాప్"

## "శక్తి మొబైల్ యాప్" గురించి విస్తృత అవగాహన కల్పిస్తున్న శక్తి బృందాలు

## కళాశాలలు, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, ముఖ్య కూడళ్లను సందర్శిస్తున్న శక్తి బృందాలు




రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 18 : మహిళలకు అండగా "శక్తి మొబైల్ యాప్" ఉంటుందని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన శక్తి బృందాలు మంగళవారం రైల్వే స్టేషన్ లు, బస్టాండ్ లు, ఇతర ముఖ్యమైన కూడళ్లను, ప్రదేశాలను సందర్శిస్తూ మహిళలకు "శక్తి మొబైల్ యాప్" యొక్క ప్రాముఖ్యత దాని ఆవశ్యకత గురించి విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహిళల మొబైల్ ఫోన్ లలో శక్తి యాప్ నిక్షిప్తమై ఉంటే ఆపద సమయాల్లో రక్షణగా అండగా మీతో పోలీస్ ఉన్నట్లేనన్నారు. ఆపద సమయాల్లో శక్తి యాప్ లోని ఎస్.ఓ.ఎస్. బటన్ ను ప్రెస్ చేస్తే క్షణాల్లో పోలీసు బృందాలు వారు వున్న ప్రాంతానికి చేరుకొని, రక్షణగా ఉంటాయన్నారు. శక్తి మొబైల్ యాప్ లో అనేక సేవలు నిక్షిప్తమై ఉన్నాయన్నారు. దీని ద్వారా నైట్ షెల్టర్ల వివరాలను, ఫ్యామిలి కౌన్సిలింగు, సేఫ్ ట్రావెల్, సమీపంలోని పోలీసు స్టేషన్ ల ఫోను నంబర్లు, హెల్ప్ లైను నంబర్లు, వాట్సాప్ గవర్నెన్స్ సేవలను పొందవచ్చు నన్నారు. మహిళలు ఒంటరిగా ప్రయాణించే సమయంలో యాప్ లోని సేఫ్ ట్రావెల్ ను ఆన్ చేసుకొంటే, వారు సురక్షితంగా గమ్య స్థానంకు చేరుకొనే వరకు వారి ప్రయాణంపై పోలీసు శాఖ నిఘా పెడుతుందన్నారు. ఎవరైనా ఆపదలో ఉంటే తక్షణ రక్షణ కోసం యాప్ లోని ఎస్ఓఎస్ బటన్ ప్రెస్ చేస్తే పోలీస్ బృందాలు వారికి రక్షణగా నిలిచే అవకాశం ఉంటుందన్నారు. ప్రతీ మహిళ, విద్యార్థిని స్వచ్ఛందంగా తమ మొబైల్ ఫోన్ లలో తప్పనిసరిగా శక్తి యాప్ ను నిక్షిప్తం చేసుకోవాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. శక్తి బృందాల ద్వారా జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాలను, బస్టాం డులు, రైల్వే స్టేషన్లు, ముఖ్యమైన కూడళ్ళు, కళాశాలలు సందర్శించి, మహిళలకు, విద్యార్థినులకు శక్తి మొబైల్ యాప్ గురించి విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామ న్నారు. జిల్లాలో మొత్తం 5 శక్తి బృందాలు ఉన్నాయన్నారు. ప్రతి బృందానికి ఎస్ఐ నాయకత్వం వహిస్తున్నారన్నారు. మహిళలకు రక్షణగా నిలిచే చట్టాలు, యాప్ పనితీరు పట్ల మహిళలకు అవగాహన కల్పిస్తాయని ఎస్పీ తెలిపారు.




# క్రీడలు ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు ఆటవిడుపు,మానసిక ఉల్లాసానికి ఉపయోగపడతాయి: వేగేశన





రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 18 : విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల కోసం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకగా చేపట్టిన ఏపీ లెజిస్లేటర్స్ స్పోర్ట్స్ మీట్ - 2025 పోటీలలో సహచర ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లతో కలిసి బాపట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొన్నారు. క్రీడా పోటీలను సభాపతి అయ్యన్న, ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం చాలా సంతోషదాయకం అని అన్నారు. గతంలో ఎన్టీఆర్ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ క్రీడా సాంప్రదాయం నేడు కూటమి పాలనలో మరోసారి ప్రారంభం కావడం శుభపరిణామం అన్నారు. క్రీడల ద్వారా ఆరోగ్యాన్ని కాపాడు కోవడంతో పాటు, ప్రజాప్రతినిధుల మధ్య ఐక్యతను పెంపొందించడమే లక్ష్యంగా మూడు రోజుల పాటు ఈ క్రీడలను నిర్వహించడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు మూడు రోజుల పాటు ఇలాంటి కార్యక్రమాలు ఆటవిడుపుగా ఉంటాయని, మానసిక ఉల్లాసానికి ఉపయోగపడతాయని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలిపారు. లెజిస్లేటర్స్ స్పోర్ట్స్ మీట్ సందర్భంగా సహచర శాసనసభ్యులతో కలిసి సరదాగా గడిపి వారితో పాటు ఫోటోషూట్ లో పాల్గొన్నారు.

# బంగారం చోరీ కేసులో ఇద్దరు నిందితుల అరెస్టు..

కాకినాడ జిల్లా...(రాయల్ జర్నలిజం)మార్చి , 18 : ఏలేశ్వరం పట్టణంలోని బాలాజీ చౌక్ దగ్గరలో సిద్దనాథ్ జ్యువెలర్స్ లో గత ఫిబ్రవరి 9వ తేదీన జరిగిన ఘటనను జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ఆదేశాల మేరకు పెద్దాపురం డిఎస్పి శ్రీహరిరాజు నేతృత్వంలో ప్రత్తిపాడు పోలీసులు కేసును ఛేదించారు.ఈ మేరకు ఏలేశ్వరం పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ నిందితులు ఏ 1గా కరణం కుమార్(32) అలియాస్ గొల్ల రాజ్ కుమార్,అన్నమయ్య జిల్లా వాసిగా,ఏ 2గా గుమ్మల వెంకటసుబ్బయ్య కడప జిల్లా వాసిగా గుర్తించామని,వారి ఇద్దరిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 32.9 గ్రాముల బంగారం, 11.5కెజీల వెండి, ఒక పల్సర్ బైకు స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ తెలిపారు.ఈ జ్యువెలరీ చేసినప్రత్తిపాడు సిఐ బి.సూర్య అప్పారావు,ఏలేశ్వరం ఎస్ఐ రామలింగేశ్వరరావు,అన్నవరం, ప్రత్తిపాడు రౌతులపూడి ఎస్సైలను ఎస్పీ అభినందించారు.

# ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం భరోసా



కాకినాడ(రాయల్ జర్నలిజం)మార్చి , 18 : కాకినాడ నగరం 27వ వార్డ్ కి చెందిన కాళ్ళ సాయి మంగాదేవి ఎం ఎస్ సి ఎంబీఏ మరియు గంగాధర్ తేజ శ్రీ ఇద్దరూ కూడా ఒకరు గ్రాడ్యుయేట్ ఇంకొకరు ఇంకా విద్యను కొనసాగిస్తున్నారు. వీరు ఇద్దరూ కూడా పేద కుటుంబాలు అయినా ఐఏఎస్ అవ్వాలని సంకల్పంతో ఉన్నారు. వీరి పట్టుదలను చూసి ఉభయ గోదావరి ఎమ్మెల్సీ ఎలక్షన్ ముందు, పేరాబత్తుల రాజశేఖరం , ఎలక్షన్ అనంతరం వీరి విద్య నైపుణ్యం పెంచుటకు భవిష్యత్తులో వీరికీ ఎటువంటి సహాయం అందించాలో స్వయంగా వచ్చి తెలుసుకుంటాను అని మాట ఇవ్వడం జరిగింది.ఆ మాట ప్రకారం కాకినాడ నగరంలో స్థానిక ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర్ రావు తనయుడు అయిన వనమాడి మోహన్ వర్మ ని వెంట పెట్టుకుని తేజ శ్రీ మరియు కాళ్ళ సాయి మంగాదేవి ఇంటికి వెళ్లి వారి పెద్దలతో మాట్లాడి వారికి భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి సభ్యులు పాల్గొన్నారు.

# గత వైసీపీ పాలనలో అవుట్ ఫాల్ స్లూయిజ్ నిర్లక్ష్యం-మంత్రి నిమ్మల

అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలోని నాగాయలంక, కోడూరు మండలాల తో సహా వివిధ అవుట్ ఫాల్ స్లూయిజ్ లు, గత ఐదేళ్ల వైసీపీ పాలనలో నిర్లక్ష్యానికి గురవడంతో మరమ్మతులకు కూడా పనికి రాని స్థితిలో ఉన్నాయని మంత్రి రామానాయుడు తెలిపారు. త్వరలోనో వీటి పునర్నిర్మాణం చేపడతామని అసెంబ్లీ సమావేశంలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానం గా మంత్రి మాట్లాడారు

**బుడమేరు ముంపు శాశ్వత పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళిక- అసెంబ్లీలో మంత్రి నిమ్మల**

బుడమేరు ముంపు సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తుందని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. అసెంబ్లీలో పలువురు సభ్యులు బుడమేరుపై అడిగిన ప్రశ్నలకు ఆయన సుదీర్ఘ, స్పష్టమైన సమాధానం ఇచ్చారు. బుడమేరు సమస్య ఒక విజయవాడ నగరానికే పరిమితం కాదని కొల్లేరు వరకు, అక్కడి నుంచి ఉప్పుటేరు, ఉప్పుటేరు మొదలు నుంచి సముద్రం వరకు సమస్య విస్తరించి ఉందన్నారు.

# డేంజర్ బెల్స్ మ్రోగిస్తున్న కాకినాడ టుటౌన్ బ్రిడ్జి

కాకినాడ(రాయల్ జర్నలిజం)మార్చి , 18 : కాకినాడ నగర బొడ్డున వున్న టుటౌన్ ఓవర్ బ్రిడ్జి డేంజర్ బెల్స్ మ్రోగిస్తున్నదని పౌర సంక్షేమ సంఘం నిరసన వ్యక్తం చేసింది.1970వ దశకంలో నిర్మించిన బ్రిడ్జికి 1999లో ఎపియుఎస్ పి 2016లో స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ వచ్చినప్పుడు రంగులు వేయడం తప్ప పటిష్ట పరిరక్షణకు చర్యలు వహించక పోవడం వలన బ్రిడ్జి రైలింగ్ నూరు శాతం ఇనుము తో బాటుగా పూర్తిగా పొట్లు పోయిందన్నారు. బ్రిడ్జీకి రెండు వైపులా శిథిల రైలింగ్ కి ఆనుకుని వున్న 58 విద్యుత్ స్తంభాలకు నిరంతరం నిలువెత్తు ఫుల్ ఫ్లెక్స్ బోర్డులు బిగించడం వలన మరింత శిథిలం కాబడిందన్నారు. శిథిలాలు క్రిందికి జారిపడుతున్న దృష్ట్యా బ్రిడ్జి దిగువన సూర్యారావు పేట పేర్రాజు పేట ప్రాంత దారుల్లో నడవడం వాహనాలపై ప్రయాణించడం ప్రమాదకరంగా తయారయ్యిందన్నారు.బ్రిడ్జి దిగువ ఇండ్లల్లో వుంటున్న వారికి ఎప్పుడు ఏ శిథిలం క్రిందికి జారిపడుతుం దోనన్న భయం గడియ గడియకు గండంగా మారిందన్నారు. ఇదే దుస్థితిలో జగన్నాధ పురం ఉప్పుటేరు మీద వార్ఫ్ రోడ్ నుండి వినాయక సాగర్ నుండి అన్నమ్మ ఘాటీ రోడ్ వైపుకు వున్న ఎన్ టి ఆర్ బ్రిడ్జి రైలింగ్ ప్రహారీలు ఒరిగిపోయి విరిగిపోయి శిథిల స్థితిలో చేరుకున్న దుస్థితి వుందన్నారు. వేసవిలో వచ్చే ఆకస్మిక భారీ వర్షాల్లో పూర్తిగా కూలిపోయే ప్రమాదం వుందన్నారు. ప్రజలకు ప్రాణసంకటంగా తయారైన ఓవర్ బ్రిడ్జీల శిథిల రైలింగ్ ప్రహరీలు తొలగించాలని డిమాండ్ చేశారు. నిధులు లేవని నిర్లక్ష్యం చేస్తే ప్రజల ప్రాణాల మీదకు వచ్చే ప్రమాదం వుందని హెచ్చరించారు. జాతీయ రహదారుల్లో వున్న ఈ రెండు వంతెనల దుస్థితి పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా లు శ్రద్ధ చేయాలన్నారు. జిల్లా యంత్రాంగం ఆర్ అండ్ బి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు బాధ్యత వహించాలని విజ్ఞప్తి చేశారు. నగరంలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జిల ప్రమాణా లపై బహిరంగ నివేదిక ప్రకటించాలన్నారు.

# తాగునీరుకు ఇబ్బందులు పడకుండా అవసరమైన చర్యలు చేపట్టాలి



కాకినాడ జిల్లా(రాయల్ జర్నలిజం)మార్చి , 18 : అన్నవరం సత్యనారాయణ స్వామి సన్నిధికి వచ్చే భక్తులకు తాగునీరుకు ఇబ్బందులు పడకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ శంఖవరం మండలం అన్నవరం సత్యనారాయణ స్వామిని ఆలయాన్ని దర్శించారు. ఈ సందర్భంగా దేవస్థానం ఈవో వి. సుబ్బారావు, వేద పండితులు జిల్లా కలెక్టర్ కు స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రధాన ఆలయం, యంత్రాలయంలోని స్వామివారిని దర్శించుకున్నారు. నిత్య కళ్యాణ మండపం పక్కన ఉన్న మరుగుదొడ్లను జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా పరిశీలించారు. కొండవాలు ప్రాంతానికి అనుకుని ఉన్న ప్రదేశాలను నెలకు ఒకసారి ప్రత్యేక డ్రైవ్ లా చేపట్టి శుభ్రం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం పంపా రిజర్వాయర్ లోని స్నానాల ఘట్ ను, పోలవరం లెఫ్ట్ కెనాల్ ఆక్విడేట్ పనులను ఇరిగేషన్, పోలవరం కెనాల్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. సత్యదేవుని దర్శనానికి వచ్చే భక్తులకు తాగునీరు, రానున్న ఏప్రిల్, మే నెలల్లో జరిగే చక్రస్నానం స్వామివారి కళ్యాణం, శ్రీరామనవమి వంటి కార్యక్రమంలో నేపథ్యంలో పంప రిజర్వాయర్లు నీరు, పోలవరం కెనాల్ నిర్మాణ పనులకు ఆటంకం లేకుండా చేపట్టాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యదేవు దర్శనం నిమిత్తం దేవాలయానికి వచ్చే భక్తులకు అవసరమైన తాగునీరుకు ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. రానున్న ఏప్రిల్, మే నెలల్లో జరిగే చక్రస్నానం స్వామివారి కళ్యాణం, శ్రీరామనవమి వంటి కార్యక్రమంలో నేపథ్యంలో అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన తెలిపారు. పంపాలో నీటిలభ్యత, పోలవరం కెనాల్ కు నిర్మాణ పనులు జరుగుతున్నందున ఈ పనులకు ఎటువంటి ఆటంకం తలెత్తకుండా అధికారులతో చర్చించి రెండు మూడు రోజుల్లో తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.రామ కృష్ణ, వి.నూకరత్నం, ఇరిగేషన్ ఈఈ జి. శేషగిరిరావు, పోలవరం కెనాల్ ఈఈ డి. శ్రీనివా సులు శంఖవరం తహసీల్దార్ ఎ. తాతారావు, ఎంపీడీవో ఎస్ఎస్.శర్మ, ఆర్డబ్ల్యూఎస్ డీఈ కె శ్రీదేవి, అన్నవరం గ్రామ సర్పంచ్ చెట్టిబత్తుల కుమార్ రాజా, విద్యుత్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు, దేవస్థానం ఏఈలు, సూపరింటెండెంట్ ఇంజనీర్లు, ఈఈ తదితరులు పాల్గొన్నారు.

# క్లాప్ వాహనాలకు ఇంధనం నింపి నడిపించాలి

## డ్రైవర్లకు 3 నెలల బకాయి జీతాలు, 14 నెలల పిఎఫ్ ఈఎస్ఐ చెల్లించాలి: సిఐటియు ఆధ్వర్యంలో నిరసన



కాకినాడ(రాయల్ జర్నలిజం)మార్చి , 18 :కాకినాడ నగర పాలక సంస్థ పరిధిలో ప్రతినిత్యం తడిచెత్త పొడిచెత్త సేకరించే క్లాప్ వాహనాలకు మార్చి 1 నుండి గ్యాస్, పెట్రోల్ వేయించకపోవడం వల్ల నిలిచిపోయాయయని తక్షణమే వాహనాలకు ఇంధనం సమకూర్చి నడిపించాలని సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం జగన్నాధపురం వాహనాల యార్డ్ వద్ద డ్రైవర్స్ నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా సిఐటియు నగర కో కన్వీనర్ పలివెల వీరబాబు, డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్ మాట్లాడుతూ కాకినాడ నగరంలో క్లాప్ వాహనాలు చెత్త సేకరణలో కీలకపాత్ర పోషిస్తున్న విషయం అందరికీ తెలిసిందే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విధాన పరమైన నిర్ణయం వల్ల క్లాప్ వ్యవస్థ కొనసాగుతుందా, డ్రైవర్స్ ఉపాధి భద్రత విషయంలో ఆందోళన చెందుతున్నారని తెలిపారు. కాకినాడ నగర పాలక సంస్థ 30 లక్షల రూపాయలు పంపించినా కాంట్రాక్టు సంస్థ కు జమ కాలేదని చెబుతున్నారన్నారు. మున్సిపల్ ఉన్నతాధికారులు స్పందించి క్లాప్ వాహనాలు నడిపించడానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. డ్రైవర్లకు 3 నెలల బకాయి జీతాలు చెల్లించాలని, 2024 జనవరి నుండి డ్రైవర్స్ జీతాలు నుండి మినహాయించిన పిఎఫ్ ఈఎస్ఐ వారి ఖాతాలకు జమ చేయాలన్నారు. వారాంతపు సెలవులు, క్యాజువల్ లీవులు అమలు చేయాలన్నారు. ప్రభుత్వ జిఓ ప్రకారం క్లాప్ వాహన డ్రైవర్స్ కి 24,500రూ . కనీస వేతనం అమలు చేయాలని కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కన్వీనర్ మలక వెంకట రమణ తో పాటు క్లాప్ వాహన డ్రైవర్స్ యూనియన్ నాయకులు నక్కా గంగాధర్, బి. శివశ్రీను, ఎం. శివ శంకర్, వి. అరుణ్ కుమార్, వై. దుర్గా ప్రసాద్, భద్రరావు, వీరేంద్ర, దుర్గా ప్రసాద్, వీరబాబు, లక్ష్మణ్ కుమార్, వంశీ, శివ, భైరవస్వామి, గంగాధర్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు...

# గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం పటిష్టంగా అమలు చేయాలి: జడ్జి కమలా దేవి




కాకినాడ (రాయల్ జర్నలిజం)మార్చి , 18 : గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం పటిష్టంగా అమలు చేయాలని 3వ సెషన్స్ ఆడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి పి.కమలా దేవి ఆదేశించారు. ఆమె ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్యశాఖ, రెవెన్యూ, లీగల్, స్త్రీ శిశు సంక్షేమం,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి డిస్టిక్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రాప్రియెట్ అథారిటీ,డిస్టిక్ లెవెల్ అడ్వైజరీ కమిటీ జిల్లా స్థాయి పీసీ, పీఎన్డటీ సమన్వయ కమిటీ సమావేశం వివేకానంద సమావేశ మందిరంలో నిర్వహించారు.జిల్లా స్థాయిలో గుర్తింపు పొందిన 158 స్కానింగ్ సెంటర్లపై డెకాయ్ ఆపరేషన్లు,ఆకస్మిక తనిఖీలు సక్రమంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ నెల నుండి ఫిబ్రవరి నెల వరకు 40 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించగా 347 స్కానింగ్ సెంటర్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించామన్నారు. అదేవిధంగా 2 కొత్తగా నమోదు చేసుకున్న స్కాన్ సెంటర్, 4 రెన్యూవల్ 14 స్కాన్ సెంటర్ల మిషన్ మార్పు, డాక్టర్ మార్పు వాటికి కమిటి ఆమోదం తెలిపినది.పి.కమలా దేవి, 3వ సెషన్స్ ఆడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జ్, కాకినాడ ముఖ్య అతిదిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి బేర్ యాక్టు పుస్తకాలను ఆవిష్కరణ చేస్తూ అందరూ రేడియాలజీస్టు, గైనకాలజిస్టు స్కాన్ సెంటర్ ఓనర్లు తప్పనిసరిగా పి.సి.పి.ఎన్.డి.టి.చట్టం నియమ నిబంధనలు, తప్పనిసరిగా పాటించాలని సూచించారు. స్కాన్ సెంటర్ నందు రిజిస్టర్లు, ఫారం 'ఎఫ్', కన్సెంట్ ఫారం వంటివి తప్పనిసరిగా మెయిన్ టైన్ చెయ్యాలని సూచించారు.డిఆర్వో జె. వెంకట రావు మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు స్కాన్ సెంటర్ వారు చట్టాన్ని సక్రమంగా అమలు చేసే దిశగా పనిచెయ్యాలని తెలియజేసారు. డాక్టర్, జె. నరసింహ నాయక్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, మాట్లాడుతూ కాకినాడ జి.జి.హెచ్. ఫోరెనిక్స్ హెచ్.ఓ.డి. డా. పి. ఉమా మహేశ్వరరావు పి.పి.టి. ద్వారా పి.సి అండ్ పి.ఎన్.డిటి యాక్టు సంబంధించిన విషయాలను తమ స్కాన్ సెంటర్ ఖర్వతంగా అమలు చెయ్యాలని తెలిపారు.డీఐవో డా. కె.వి.సుబ్బరాజు మరియు డా. పి. సరిత మాట్లాడుతూ అకస్మిక తనిఖీలు, డికాయ్ ఆపరేషన్ లు చట్ట ప్రకారం చేస్తున్నామని తెలియజేసారు. ఈ సమావేశంలో, ఎం.జె.వి.భాస్కర రావు, ఎ.ఎస్.పి., డి.ఎల్.ఎ.టి.ఓ డా. ఆర్. రమేష్. డీఐవో డా. కె.వి. సుబ్బ రాజు, డి.సి.హెచ్.ఎస్. డా. ఎస్. స్వప్న, డిప్యూటీ డి.ఎం. హెచ్.ఓ.డా.పి. సరిత,స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు కరణం వెంకటేశ్వరరావు,ఎస్. అప్పల నాయుడు, యల్లా పద్మలత,డి. నాగబాబు,పబ్లిక్ ప్రాసిక్యూటర్, పి.ఆర్.ఓ. ఎస్.అజయ్, జి.జి.హెచ్. నుండి వచ్చిన హెచ్.ఓ.డి.లు, రేడియాలజీ, పిడియాట్రిక్, గైనిక్, పేడాలజీ విభాగం డా.కె.ఎస్.సునీత, డా. బి.రాంబాబు, డా. సి. హెచ్.మాధురి, డా. టి. శ్రీధర్ ,డా.ఎస్. నందిశ్వర, ప్రభుత్వ, ప్రైవేటు రేడియాలజీ, గైనకాలజీ,డెమో సిబ్బంది పాల్గొన్నారు.

# కాకినాడ ఐడిఏ ఆధ్వర్యంలో"ప్రపంచ రీ సైక్లింగ్ "దినోత్సవం




కాకినాడ (రాయల్ జర్నలిజం)మార్చి , 18 : స్థానిక ప్రతాప్ నగర్ వద్ద ఉన్న రూబెన్ దంత వైద్యశాల లో కాకినాడ ఐడిఎ సభ్యుల ఆధ్వర్యాన ప్రపంచ రీ సైక్లింగ్ దినోత్సవం సంధర్భంగా నర్సింగ్ విద్యార్థుల కు రీ సైక్లింగ్ పైన అవగాహన కల్పించారు. ఈ సంధర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ" గ్లోబల్ వార్మింగ్, గ్రహం మీద మన చెడు అలవాట్ల వలన గలిగిన చెత్తను అరికట్టకపోతే భూమి వచ్చే దశాబ్దాన్ని చూడటానికి జీవించకపోవచ్చని వార్షిక నివేదికలు అంచనా వేస్తున్నాయని,. వాతావరణ మార్పుల వల్ల కాలుష్య ముప్పు పొంచి ఉండటంతో సహజ వనరులు ముప్పు కూడా పొంచి ఉన్నాయని అన్నారు. గత దశాబ్ద కాలంగా అత్యంత తీవ్రమైన ఉష్ణోగ్రతలు నమోదయ్యా యని ఇది ప్రకృతి వినాశనాన్ని మాత్రమే కాకుండా ఆర్థికంగా కూడా తీవ్రమవుతుందని తెలిపారు.మన గ్రహం మరియు ప్రాణాలను కాపాడటానికి మనం గణనీయమైన మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.ప్రతి సంవత్సరం మార్చి 18 గ్లోబల్ రీసైక్లింగ్ డే జరుపుకుంటామని, వార్తాపత్రికలు, ప్లాస్టిక్ వాటర్ బాటిళు ,, తృణధాన్యాల పెట్టెలు మరియు పాల డబ్బాలు అనేవి రోజువారీ పునర్విని యోగపరచదగిన సాధారణ వస్తువులలో కొన్ని, మనం సాధారణంగా పారవేసే వస్తువులను రీసైక్లింగ్ చేయడానికి కృషి చేస్తే, మనం భూ మిపై మరియు మన జీవితాలను మరింత లోతైన రీతిలో ప్రభావితం చేయవచ్చని అన్నారు .గాజును నిరంతరం రీసైకిల్ చేయవ చ్చనిగాజును దాని సమగ్రతను కోల్పోకుండా లేదా దాని నాణ్యతను మార్చకుండా నిరంతరం రీసైకిల్ చేయవచ్చని అన్నారు.ప్రతి టన్ను రీసైకిల్ చేసిన వార్తాపత్రికలతో 17 చెట్లు కాపాడబ డతాయని ఇది గ్రీన్‌హౌస్ మరియు నీటి కాలుష్య కారకాలను తగ్గిస్తుందని, శక్తిని ఆదా చేస్తుందని మరియు బొగ్గు, చమురు మరి యు సహజ వాయువు వంటి శిలాజ ఇంధనా లను మండించడం ద్వారా ప్రేరేపించబడిన వాయు కాలుష్యాన్ని తగ్గిస్తుందని, ఇది అత్యధిక మొత్తంలో శక్తి ఉత్పత్తికి ఎంతో దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో డా శ్రీవల్లి, డా ఏరూషా, లీలా,విద్యార్థులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# పోసానికి మరిన్ని కష్టాలు ? సీఐడీ కస్టడీలోకి..!



అమరావతి : ఏపీలో వైసీపీ నేత పోసాని కృష్ణమురళి సినిమా కష్టాలు ఇప్పట్లో తీరేలా కనిపించడం లేదు. గత వైసీపీ ప్రభుత్వంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ను దూషించిన వ్యవహారంలో ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పలు కేసులు నమోదు కాగా.. వీటిపై కోర్టుల్ని ఆశ్రయించి బెయిల్ తెచ్చుకున్నారు. అయితే ఈసారి సీఐడీ ఆయనపై నమోదు చేసిన ఫొటోల మార్ఫింగ్ కేసులో మాత్రం కస్టడీ తప్పడం లేదు. గుంటూరు కోర్టు ఆదేశాలతో సీఐడీ ఇవాళ పోసానికిని కస్టడీలోకి తీసుకుంటోంది.గతంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మార్ఫింగ్ ఫొటోలు తయారు చేసి ప్రెస్ మీట్లోకి తెచ్చి మరీ వారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యవహారంలో తాజాగా సీఐడీ పోసాని కృష్ణమురళిపై కేసు నమోదు చేసింది. ఈ కేసులో కర్నూలు జైలు నుంచి పీటీ వారెంట్ పై గుంటూరు కోర్టుకు తెచ్చి హాజరుపర్చి రిమాండ్ తీసుకుంది. ఇప్పుడు పోసానికి ఇవాళ ఒక్క రోజు పాటు సీఐడీ కస్టడీకి అప్పగిస్తూ గుంటూరు స్థానిక కోర్టు ఆదేశాలు ఇచ్చింది. దీంతో సీఐడీ ఇవాళ ఆయన్ను రిమాండ్ నుంచి అదుపులోకి తీసుకుంటోంది.ఇవాళ సీఐడీ కస్డడీలో పోసాని కృష్ణమురళికి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఫోటోల్ని ఎవరు మార్ఫింగ్ చేసి ఇచ్చారు, లేదా ఆయనే మార్ఫింగ్ చేశారా, చేస్తే ఎవరి ప్రోద్భలంతో ఇలా చేసారన్న దానిపై విచారించబోతున్నారు. ఇందులో పోసాని చెప్పే విషయాల ఆధారంగా ఈ కేసులో సీఐడీ ఛార్జిషీట్ దాఖలు చేసే అవకాశం ఉంది. గతంలో వైసీపీ నేత సజ్జల ప్రమేయంపై ఓసారి వాంగ్మూలం ఇచ్చిన పోసాని.. ఈసారి ఎవరి పేర్లు బయటపెట్టబోతున్నారనే ఉత్కంఠ నెలకొంది.

# పెద్ద పులిని పట్టుకోవడానికి వచ్చిన అటవీ సిబ్బంది.. కానీ అంతలోనే ఊహించని సీన్..!



ఇడుక్కి : కేరళలోని ఇడుక్కి జిల్లా వండిపెరియార్‌లో సోమవారం అటవీ అధికారులు ఓ పులిని చంపారు. పులిని పట్టుకోవడానికి వెళ్లిన అటవీ అధికారులపై అది ఒక్కసారిగా దాడి చేయడంతో ఆత్మరక్షణ కోసం దానిని కాల్చి చంపారు. గ్రాస్బీ ఎస్టేట్ ప్రాంతం నుంచి ఇటీవల సమీప జనావాసాల్లోకి ఓ పెద్ద పులి వచ్చి, అక్కడి పెంపుడు జంతువులు, పశువులను చంపుతుంది. దీంతో స్థానికుల్లో భయాందోళనలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో పెద్ద పులిని పట్టుకోవడానికి అటవీశాఖ అధికారులు చర్యలు చేపట్టారు.ఈ క్రమంలో సోమవారం ఉదయం ఓ టీ ఎస్టేట్‌లో పులి కనిపించడంతో దానికి మత్తుమందు ఇవ్వడానికి ట్రాంక్విలైజర్ షాట్లు ఇచ్చారు. మొదట 15 మీటర్ల దూరం నుంచి ఈ కాల్పులు జరిపడంతో అది గురితప్పింది. రెండవ ట్రాంక్విలైజర్ షాట్ విజయవంతంగా పేల్చినా.. ఇంతలో పులి ఒక్కసారిగా వారిపై దూకి దాడి చేసింది. ఆత్మరక్షణ కోసం సిబ్బంది దానిపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో పెద్ద పులి మృతి చెందినట్లు అటవీశాఖ సీనియర్ అధికారులు వెల్లడించారు. ట్రాంక్విలైజర్ షాట్ తీసుకున్న తర్వాత అకస్మాత్తుగా పులి వారిపైకి దూకడంతో సిబ్బందిలో ఒకరి డాలును పులి చింపివేసిందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..'పులికి మత్తుమందు ఇచ్చి దానిని సజీవంగా పట్టుకోవడమే మా లక్ష్యం. ఉదయం ఆ ప్రాంతంలోని ఒక ఇంటి దగ్గర అది కనిపించడంతో మేము మా ప్రాణాలను పణంగా పెట్టి మిషన్ కోసం వెళ్లాం. అది ఒక కుక్క, రెండు-మూడు కుక్కపిల్లలు, ఒక ఆవు దూడను చంపింది. అయితే పులికి కేవలం 15 మీటర్ల దూరంలో నిలబడి ట్రాంక్విలైజర్ షాట్‌ను పేల్చాం. పులి జనావాస ప్రాంతంలో కనిపించడం వల్లనే మేము ఆ సాహసం చేసాం. అనూహ్యంగా అది మాపై దాడి చేయడంతో మమ్మల్ని రక్షించుకోవడానికి దానిని కాల్చడం తప్ప మాకు వేరే మార్గం కనిపించలేదు' అని ఆయన అన్నారు. చనిపోయిన పులి వయస్సు 10 సంవత్సరాలు ఉంటాయని అటవీ శాఖ వర్గాలు తెలిపాయి.

# ఏపీలోని ఆ మూడు నగరాల్లో కొత్త లులు మాల్స్.. ఆ జిల్లాలకు మహర్దశ, కీలక ప్రకటన




అమరావతి : ఏపీలో పెట్టుబడులకు లులు గ్రూప్ సిద్ధమైంది. ఈ మేరకు ఏపీ కేబినెట్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో మొత్తం మూడు లులు మాల్స్ వస్తాయంటున్నారు.. ఇప్పటికే ఒక లులు మాల్‌ను విశాఖపట్నంలో ఫిక్స్ చేసిన సంగతి తెలిసిందే. మిగిలిన రెండు మాల్స్‌ను అమరావతితో పాటూ తిరుపతిలో ప్లాన్ చేస్తున్నారు. ఈ మేరకు లులు గ్రూప్ సానుకూలంగా స్పందించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రానికి పెట్టుబడులపై ఫోకస్ పెట్టింది.. ఈ క్రమంలో లులు మాల్స్‌ను కూడా ఏర్పాటు చేయున్నారు. రాష్ట్రంలో విశాఖపట్నంతో పాటుగా అమరావతి, తిరుపతిల్లోనూ మాల్స్ ఏర్పాటుకు లులు సంస్థ సానుకూలంగా ఉంది. విశాఖపట్నంలో లులు మాల్ ప్రతిపాదనకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలియజేసింది. విశాఖపట్నంతో పాటుగా అమరావతి, తిరుపతిల్లోనూ మాల్స్ ఏర్పాటు చేయాలని ఆ సంస్థను ప్రభుత్వం తెలిపింది. లులు గ్రూప్ అమరావతి, తిరుపతిలో మాల్స్ ఏర్పాటుకు సానుకూలంగా స్పందించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు కేబినెట్ భేటీలో ప్రస్తావించారు.వాస్తవానికి 2014-19 మధ్య అధికారంలో ఉన్న అప్పటి టీడీపీ ప్రభుత్వం కృషితో విశాఖపట్నంలో లులు మాల్ ఏర్పాటుకు సిద్దమయ్యారు. లులు మాల్ కోసం నగరంలోని సాగరతీరంలో ప్రభుత్వం స్థలం కూడా కేటాయించింది. 2019లో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత స్థలాన్ని వెనక్కు తీసుకున్నారు.. ఆ తర్వాత లులు మాల్ ఏర్పాటు చేయలేదు. ఆ తర్వాత లులు మాల్ ఏపీకి రావడానికి ఇష్టపడలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత లులుతో సంప్రదింపులు జరిపారు.. దీంతో మళ్లీ రాష్ట్రానికి వచ్చేందుకు లులు అంగీకారం తెలిపింది. విశాఖపట్నంలో మాల్ ప్రతిపాదనకు ఇటీవల రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు గ్రీన్స సిగ్నల్ ఇచ్చింది.. తాజాగా కేబినెట్ ఇప్పుడు ఆమోదం తెలిపింది.మరోవైపు రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణ పనుల్ని ప్రారంభించాలని నిర్ణయించిన ప్రభుత్వం.. ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఈ పనుల్ని ప్రారంభించనున్నట్టు కేబినెట్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఆయనను ఆహ్వానించేందుకు మంగళవారం సాయంత్రం ఢిల్లీ వెళుతున్నట్లు చెప్పారు. రాజధానిలో చేపట్టబోయే వివిధ పనులకు కేబినెట్ ఆమోదం తెలియజేసిన సమయంలో ఈ అంశం ప్రస్తావనకు వచ్చింది. అలాగే ఉపాధ్యాయుల బదిలీల్ని ఆన్‌లైన్‌లో పారదర్శకంగా నిర్వహిస్తామన్నారు చంద్రబాబు. ఇండోసోల్ సంస్థ సోలార్ ప్యానల్స్ మ్యానిఫ్యాక్చరింగ్ పరిశ్రమ ఏర్పాటుకి అనుమతివ్వడంపై మంత్రివర్గ సమావేశంలో చర్చించారు. మరోవైపు రాష్ట్రంలో చేనేతల ఇళ్లకు నెలకు 200, పవర్‌లూమ్‌లకు 500 యూనిట్ల చొప్పున ఉచిత విద్యుత్తు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. వైఎస్సార్ కడప జిల్లాగా ఉన్న పేరును గత ప్రభుత్వం వైఎస్సార్ జిల్లాగా మార్చగా.. ఇప్పుడు వైఎస్సార్ కడప జిల్లాగా మార్చే ప్రతిపాదనకు అంగీకారం తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమావేశం అయ్యారు. సోమవారం కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత సీఎంను పవన్ ప్రత్యేకంగా కలిశారు. సుమారు అరగంట పాటు తాజా రాజకీయ పరిణామాలపై వారు చర్చించినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో పట్టణాల్లో తాగునీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరిచేందుకు రూ.5,530.62 కోట్లతో సవరించిన అంచనాలను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. ఈ వ్యయంలో ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు (ఏఐఐబీ) 70 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 30 శాతం వాటా భరించనున్నాయి. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేయడంతో పనులు అటకెక్కాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక తిరిగి దృష్టి సారించింది. రాష్ట్ర జలవనరుల శాఖలో 126 మంది డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ల(డీఈఈ)కు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు(ఈఈ)గా అడ్‌హాక్ పదోన్నతి కల్పిస్తూ పోస్టింగ్‌లు ఇచ్చారు. ఈ మేరకు జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.

# హైదరాబాద్ వాసులకు ఇక పండగే.. ఆ రూట్లలో కూల్ కూల్ జర్నీ.. కీలక నిర్ణయం..!



హైదరాబాద్: తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. అందులోనూ ప్రధానంగా హైదరాబాద్ నగరంలో పరిస్థితి మరీ దారుణంగా మారింది. ఉదయం 7 గంటలకే భానుడు భగభలలాడిపోతున్నాడు. ఈ క్రమంలో.. ప్రయాణాలు చేసేవాళ్లు సాధారణ బస్సుల్లో కాకుండా ఏసీ బస్సుల్లోనే ఆఫీసులకు వెళు న్నారు. ఈ విషయాన్ని గమనించిన ఆర్టీసీ అధికారులు.. సేవలు పెంచటమే కాకుండా.. అన్ని స్టాపుల్లో ఆపే ప్రయత్నాలు చేస్తున్నారు.వేసవి కాలం మొదలైంది. ఎండా కాలం మొదలైందో లేదో భానుడు మండిపోతున్నాడు. తెలంగాణలో భగభగ మండే ఆ నిప్పుల వర్షం సాక్షిగా.. అంటూ గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. అందులోనూ.. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ఎండలు నగరవాసుల మాడు పగలగొడుతున్నాయి. ఉదయం 7, 8 గంటలకే ఎండ మండిపోతోంది. బైకుల మీద బయలుదేరుతున్న ఉద్యోగులు.. ఆఫీసులకు వెళ్లే సరికే లోపల మొత్తం తడిపోతోంది. ఇక.. సిటీ బస్సుల్లో ఎక్కితే బయట ఎండ, లోపల రద్దీతో.. దూల తీరిపోతోంది. ఈ క్రమంలో చాలా మంది చల్ల చల్లని ప్రయాణం చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు.ఈ క్రమంలోనే చాలా మంది ఉద్యోగులు మెట్రో రైలును ఆశ్రయిస్తున్నారు. మెట్రో మార్గం లేని మార్గాలతో పాటు పలు రద్దీ మార్గాల్లో జనాలు ఎక్కువగా ఏసీ బస్సుల్లో ఎక్కేస్తున్నారు. అయితే.. ఎండలు మొదలైనప్పటి నుంచి ఏసీ బస్సులకు ప్రయాణికుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. దీన్ని పరిగణలోకి తీసుకుని.. ఎండలు ముదురుతున్న నేపథ్యంలో రద్దీ రూట్లలో ఏసీ బస్సుల సేవలను మరింత పెంచేందుకు ఆర్టీసీ ప్రణాళికలు రచిస్తోంది. ఐటీ కారిడార్‌తో పాటు లాంగ్ రూట్లలో ఏసీ బస్సుల సేవలను పెంచాలని టీజీఎస్ ఆర్టీసీ భావిస్తోంది. ఇక.. ఏప్రిల్, మే నెలల్లో ఎండలు మరింతగా పెరిగే అవకాశం ఉండటంతో.. ఏసీ బస్సుల్లో ప్రయాణించేందుకు నగరవాసులు మరింత ఆసక్తి చూపే ఛాన్స్ ఉంది. దీంతో.. ఈ రెండు నెలల్లో ఏసీ బస్సుల్లో ఆక్యుపెన్సీ 95 శాతానికి పెంచుకునే దిశగా ప్రయత్నిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో మొత్తంగా 90 ఏసీ బస్సులుండగా.. వాటిలో 53 బస్సులను నగరంలోని పలు ప్రాంతాల నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు నడుపిస్తున్నారు. మరో 37 మెట్రో ఎలక్ట్రిక్ ఏసీ బస్సులను నగరంలోని ఆయా రద్దీ మార్గాల్లో నడిపిస్తున్నారు. సాధారణ రోజుల్లో ఏసీ బస్సుల్లో ప్రస్తుతం ప్రయాణికుల ఆక్యుపెన్సీ 70 నుంచి 75 శాతం ఉంటోంది. కాగా.. ఈ సర్వీసులను విస్తరించి.. అక్యుపెన్సీని 95 శాతం పెంచుకోవడమే లక్ష్యంగా ఆర్టీసీ ప్రచారం నిర్వహిస్తోంది. అంతేకాకుండా.. ప్రయాణికుల సౌకర్యార్థం రద్దీ సమయంలో సూపర్‌వైజర్లను నియమించడంతో పాటు, అన్ని స్టాపుల్లోనూ బస్సులు ఆగేలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.

# మందుబాబులకు కిక్కెక్కించే వార్త.. ఒకటి కాదు రెండు కాదు, మార్కెట్లోకి 37 కొత్త బ్రాండ్లు..!

హైదరాబాద్: తెలంగాణలోని మందుబాబులకు కిక్కెక్కించే వార్త వినిపించనుంది ఎక్సైజ్ శాఖ. మార్కెట్‌లోకి కొత్త బ్రాండ్లు తీసుకొచ్చేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికే.. గ్రీన్ సిగ్నల్ ఇవ్వటంతో కొత్త కంపెనీల నుంచి ఊహించని స్పందన లభిస్తోంది. ఈ క్రమంలో.. ఒకటీ రెండు కాదు.. ఏకంగా 37 కొత్త బ్రాండ్లు మార్కెట్‌లోకి వచ్చేందుకు సిద్ధమవుతున్నాయి. ఇందులో 15 విదేశీ బ్రాండ్లు కాదు.. మరో 15 దేశీయ బ్రాండ్లుగా తెలుస్తోంది. ఇక మిగిలినవి కొత్త బీర్ల బ్రాండ్లుగా సమాచారం.తెలంగాణలోని మందుబాబులకు కిక్కెక్కించే వార్త వినిపించింది. ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా మార్కెట్‌లోకి 37 కొత్త బ్రాండ్లు రాబోతున్నాయి. కొత్త బ్రాండ్లు తీసుకొచ్చేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇందుకోసం.. గత నెల 23న బేవరేజెస్ కార్పొరేషన్ కొత్త సరఫరాదారుల నుంచి దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్ కూడా జారీ చేసింది. అయితే.. దేశంలో తయారయ్యే మద్యం బ్రాండ్లలో 95 శాతం కంపెనీలు కార్పొరేషన్‌లో రిజిస్టర్ కాగా ప్రభుత్వ ప్రకటనతో.. సుమారు 10 కొత్త బ్రాండ్లు ముందుకొచ్చే అవకాశముందని ఎక్సైజ్ వర్గాలు అంచనా వేశాయి. కానీ.. ఊహించని స్పందన లభించింది.ప్రభుత్వం విధించిన గడువు ముగిసే సమయానికి ఏకంగా 37 బ్రాండ్లు దరఖాస్తు చేసుకున్నాయి. కాగా.. ఇందులో 15 విదేశీ మద్యం బ్రాండ్లు కాగా, మరో 15 దేశీయ బ్రాండ్లు,



మరో ఏడు దరఖాస్తులు బీర్ల సరఫరాకు వచ్చినట్టు సమాచారం అందుతోంది. ఈ జాబితాలో.. గతంలో వివాదాల్లో చిక్కుకున్న సోం డిస్టలరీస్ కూడా ఉందని సమాచారం.అయితే.. వచ్చిన దరఖాస్తులను అన్ని కోణాల్లో పరిశీలించిన తర్వాతే మద్యం సరఫరాకు ఒప్పందం చేసుకుంటామని ఎక్సైజ్ శాఖ అధికారులు చెబుతున్నారు. ఆయా సంస్థల ట్రాక్ రికార్డును పరిశీలించడమే కాకుండా.. ఎంత ధరకు కోట్ చేసింది? ఆ బ్రాండు మద్యానికి ఇతర రాష్ట్రాలు ఎంత చెల్లిస్తున్నాయి? ఏ కేటగిరీలో ఆ బ్రాండు ఉంది? ఆ కేటగిరీకి మన రాష్ట్రంలో చెల్లిస్తున్న ధర ఎంత? ఒకవేళ సంస్థ కోట్ చేసిన ధరకు, ప్రభుత్వ ధరకు తేడా ఉంటే ఏం చేయాలి? ధరల నిర్ధారణ కమిటీకి ప్రతిపాదించాలా లేదా? అనే అన్ని అంశాలను పరిశీలించిన తర్వాతే నిర్ణయం తీసుకుంటారని అధికారులు తెలిపారు. ఈ ప్రక్రియ ముగిసేందుకు కనీసం మరో నెల రోజుల సమయం పట్టే అవకాశం ఉంది.కొత్త బ్రాండ్ల సరఫరాకు ఒప్పందాలు చేసుకునే సమయంలోనే మద్యం బేసిక్ ధరలను కూడా పెంచే ఆలోచనలో రేవంత్ రెడ్డి సర్కార్ ఉన్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే బీర్ల బేసిక్ ధరను ప్రభుత్వం పెంచిన విషయం తెలిసిందే. కేవలం బీర్ల బేసిక్ ధరలను పెంచిన ప్రభుత్వం.. లిక్కర్ బేసిక్ ధరల జోలికి మాత్రం వెళ్లలేదు. అయితే.. లిక్కర్ బేసిక్ ధరను కూడా కేస్‌కు రూ.85 చొప్పున పెంచే ఆలోచన చేస్తున్నట్టు సమాచారం.బీర్ల బేసిక్ ధర పెంచటంతో.. బహిరంగ మార్కెట్‌లో బీర్ల ధరలు కూడా పెరిగాయి. ఇక.. ఇప్పుడు లిక్కర్ బేసిక్ ధరలను పెంచితే.. మద్యం ధరలు కూడా పెరిగే అవకాశం ఉంది. అయితే.. లిక్కర్ ధరలు పెంచాలా వద్దా అన్నది రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ అంచనాలను బట్టి ఉంటుంది. ప్రస్తుత బడ్జెట్‌లో ఎక్సైజ్ శాఖ ద్వారా రూ.25 వేల కోట్ల ఆదాయాన్ని సర్కార్ అంచనా వేయగా.. వచ్చే బడ్జెట్‌లో రూ.30 వేల కోట్ల వరకు వెళ్తే మాత్రం లిక్కర్ ధరలు పెంచక తప్పదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరి చూడాలి.. కొత్త బ్రాండ్ల రాకతో పాటు లిక్కర్ ధరలు కూడా పెరుగుతాయా లేదా.. మందు బాబులకు కిక్కెక్కించే వార్తతో పాటు ధరలు పెంచి చేదు వార్తను కూడా ప్రభుత్వం వినిపిస్తుందా లేదా..?

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# ఓ తండ్రి తీర్పు..



ఉజ్జయిని: కూతురు ప్రియుడితో వెళ్లిపోయి ప్రేమ వివాహం చేసుకుందని ఓ తండ్రి దారుణ నిర్ణయం తీసుకున్నాడు. తమ అభిష్టానికి వ్యతిరేకంగా వివాహం చేసుకుందనీ.. కూతురు బతికుండగానే ఊరంతా పిలిచి ఆమెకు అంత్యక్రియలు నిర్వహించి పిండం పెట్టాడు ఆ తండ్రి. తమ కూతురు చనిపోయినట్లు ఊరంతా పోస్టర్లు అతికించి నానాహంగామా చేశాడు. అంతేనా కుటుంబ సభ్యులంతా గుండు చేయించుకుని, ఊరంతా శాంతి విందు భోజనాలు కూడా పెట్టాడు. ఈ విచిత్ర ఘటన మధ్యప్రదేశ్‌లోని ఖచ్రోడ్ ప్రాంతంలోని ఉజ్జయినిలో వెలుగు చూసింది. అసలేం జరిగిందంటే.ఖచ్రోడ్ తహసీల్‌లోని గుదావన్ గ్రామానికి చెందిన వర్దిరామ్ గర్గమ కుమార్తె మేఘ గర్గమ.. కొన్ని రోజుల క్రితం తన ప్రియుడు దీపక్‌తో ఇంట్లో నుంచి పారిపోయి వివాహం చేసుకుంది. దీంతో మేఘ కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు పెట్టారు. దీంతో పోలీసులు గాలించి మేఘను, ఆమె ప్రియుడు దీపక్‌ను పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు. అనంతరం మేఘ కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా.. వారు కూడా పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. అయితే పోలీసులు మేఘను తమ కుటుంబాన్ని గుర్తించమని అడిగగా.. కానీ ఆమె వారిని గుర్తించడానికి నిరాకరించింది. దీంతో ఆగ్రహించిన మేఘ తల్లిదండ్రులు తమ కుమార్తె ఈ క్షణం నుంచి చనిపోయినట్లేనని చెప్పారు. అంతటితో ఆగకుండా కుమార్తె మేఘ గోర్ని సంతాప కార్డులను ముద్రించి ఊరంతా పంచిపెట్టారు. ఊరంతా పిలిచి ఆచారాల ప్రకారం పిండ దానాన్ని నిర్వహించడం ద్వారా శాంతి విందును ఏర్పాటు చేశారు.నేటి సమాజంలోని పిల్లలు ఆధునికతను విధ్వంసానికి ఒక సాధనంగా మార్చుకుంటున్నారని మేఘ తండ్రి తన బాధను సంతాప లేఖలో ముద్రించాడు. ఆధునిక కమ్యూనికేషన్ పరికరాలను దుర్వినియోగం, తల్లిదండ్రుల ప్రేమను బలహీనతగా అర్ధం చేసుకుని, సమాజం %-% కుటుంబం గౌరవాన్ని పట్టించుకోకుండా పిల్లలు కులాంతర వివాహాలు చేసుకుంటున్నారు. ఇది నేటి కాలంలో ట్రెండ్‌గా మారుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇది నేటి సమాజానికి తీవ్ర ఆందోళన కలిగించే విషయయని సంతాప లేఖలో మేఘ తండ్రి తెలిపారు. తన కుమార్తె పారిపోయి దీపక్ అనే వ్యక్తిని కులాంతర వివాహం చేసుకుందని, తమ గౌరవాన్ని లెక్క చేయని కుమార్తె మేఘ 15 మార్చి 2025 శనివారం మరణించిందని సంతాప లేఖలో ముద్రించి బంధుజనాలకు, ఊరి జనాలకు పంచిపెట్టాడు.

# డ్రోన్‌ల ద్వారా డ్రగ్స్, మారణాయుధాలు.. మత్తు గ్యాంగ్‌కు చుక్కలు చూపిస్తున్న పోలీసులు



న్యూఢిల్లీ : పంజాబ్‌లో డ్రగ్స్‌పై యుద్ధం కొనసాగుతోంది. మత్తు బ్యాచ్‌పై ఉక్కుపాదం మోపుతోంది అక్కడి ప్రభుత్వం. సీఎం భగవంత్ మాన్ ఆదేశాలతో ఎక్కడికక్కడ దాడులు చేస్తున్నారు పోలీసులు. అణువణువూ జల్లెడ పడుతూ డ్రగ్ పెడ్లర్లకు ముచ్చెమటలు పట్టిస్తున్నారు. డ్రగ్ పెడ్లర్ల ఇళ్లను బుల్డోజర్లతో కూల్చేయడంతోపాటు.. పెద్దఎత్తున మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల యాక్షన్‌కి ఇప్పటికే తోక ముడిచింది మత్తు గ్యాంగ్. మత్తు మ్యాచ్‌ని కటకటాల వెనక్కి నెట్టడంతో డ్రగ్స్ స్పీడ్ కొంతమేర తగ్గింది. పోలీస్ ఆపరేషన్‌తో తోకముడిచిన మత్తు గ్యాంగ్.. కొత్తకొత్త మార్గాలను వెదుక్కుంటోంది.పాకిస్తాన్ నుంచి డ్రోన్స్ ద్వారా డ్రగ్స్, ఆయుధాలను తెప్పించుకుంటోంది. అయితే, ఈ రాకెట్‌ను కూడా ఛేదించారు పోలీసులు. స్పెషల్ ఆపరేషన్ చేపట్టి.. ఈ డ్రగ్ స్మగ్లింగ్ ముఠా ఆట కట్టించారు. పాకిస్తాన్ బోర్డర్‌లో డ్రోన్స్ ద్వారా డ్రగ్స్, ఆయుధాలను స్మగ్లింగ్ చేస్తున్న నలుగురిని అరెస్ట్ చేశారు. అయితే, అరెస్ట్ సమయంలో పోలీసులపైకి కాల్పులు జరిపింది మత్తు గ్యాంగ్. దాంతో, పోలీసులు ఎదురు కాల్పులు జరపాల్సి వచ్చింది. ఈ ఎదురు కాల్పుల్లో ఇద్దరు నిందితులకు బుల్లెట్ గాయాలయ్యాయి. ఆ తర్వాత నలుగురు నిందితుల నుంచి మూడు ఆయుధాలు, క్యాట్రిడ్జ్‌లు, ఏడు కేజీల ఓపీయం, లక్ష రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు.మూడు నెలల్లో పంజాబ్‌ను డ్రగ్ ఫ్రీ రాష్ట్రంగా మార్చాలన్నది ముఖ్యమంత్రి భగవంత్‌మాన్ టార్గెట్. అందుకు అనుగుణంగానే డ్రగ్స్‌పై యుద్ధం పేరుతో స్పెషల్ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు పోలీసులు.పంజాబ్‌లో కొనసాగుతున్న మాదక ద్రవ్యాల వ్యతిరేక డ్రైవ్ సరిహద్దు రాష్ట్రంలో అల్లకల్లోలం సృష్టించడానికి కొత్త వ్యూహాలను రూపొందిస్తున్న పాకిస్తాన్ గూఢచారి సంస్థ ఐఎస్ఐని దెబ్బతీసిందని డిజిపి గౌరవ్ యాదవ్ సోమవారం అన్నారు. రాష్ట్రంలో శాంతికి భంగం కలిగించడానికి ప్రయత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన నొక్కి చెప్పారు.

# పాములు పగ పడతాయా..? 103 సార్లు ఒకే వ్యక్తిని కాటేసిన పాములు.. ఇదో మిస్టరీ కథ..



చిత్తూరు : జిల్లా బైరెడ్డిపల్లి మండలంలో ఒక వ్యక్తిని పాముకాటు సమస్య వేధిస్తోంది. పగబట్టి కాటేస్తుందా లేదంటే ప్రమాదవశాత్తు పాముకాటుకు గురి అవుతున్నాడా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. బైరెడ్డిపల్లి మండలం కుమ్మరి కుంట గ్రామానికి చెందిన 47 ఏళ్ల సుబ్రహ్మణ్యం మూడు దశాబ్దాలుగా పాముల బెడదను ఎదుర్కొంటున్నాడు. ఇలా వింత సమస్యతో సతమతం అవుతున్నాడు. పాము కాటుకు గురై మృత్యుంజయుడిగా మారాడు. వినడానికి కాస్త వింతగా ఆశ్చర్యాన్ని కలిగించే విధంగా ఉన్నా.. సుబ్రమణ్యం ఇప్పటివరకు 103 సార్లు పాము కాటుకు గురయ్యాడు.. అవును.. అన్ని సార్లు కూడా పాము కాటుకు గురై.. ఆసుపత్రి పాలై చికిత్స పొందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు.నిరుపేద కూలీ సుబ్రహ్మణ్యం కు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.. కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.. అయితే.. ఆయన్ను వదలకుండా పాములు వెంటాడుతూ కాటేస్తూ ఉండటం సంచలనంగా మారింది. 18 ఏళ్ల వయసులో తొలిసారి పాముకాటుకు గురైన సుబ్రహ్మణ్యం.. అయితే.. ఏ సర్ప దోషం ఉందో తెలియదు కానీ పాములు మాత్రం అతనిపై పగతో రగిలి పోతూనే ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. సుబ్రహ్మణ్యం ఏ పొలంలో ఉన్నా.. ఎక్కడ పనిచేస్తున్నా అక్కడికి వెతుక్కుంటూ వస్తున్న పాములు.. అతనికి ప్రత్యక్షమై కరుస్తుండటం వింతగా మారింది. ఇలా ఏకంగా 103 సార్లు పాము కాటుకు గురయ్యాడు.. నాగుపాముతో పాటు వివిధ రకాల విష సర్పాల కాటుకు గురైన సుబ్రహ్మణ్యం చికిత్స అనంతరం కోలుకున్నట్లు తెలిపాడు. పాము కాటుకు గురికావడం, ఆ వెంటనే ఆసుపత్రిలో అడ్మిట్ కావడం, కోలుకోవడం తరచూ ఇలా జరుగుతూనే ఉంది.ప్రస్తుతం పాముకాటుకు గురైన సుబ్రహ్మణ్యం.. పెద్దపంజాణి మండలం శివాడి గ్రామ సమీపంలోని జెఎంజె మిషనరీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.. పాముకాటుకు అలా నాటువైద్యం పొందుతున్న సుబ్రహ్మణ్యం ఎంతటి విష సర్పం కరిచినా మృత్యుంజయుడుగానే డిశ్చార్జ్ అవుతున్నాడు. ఇలా ఏకంగా పాముకాట్లలో సెంచరీ కొట్టిన సుబ్రహ్మణ్యం ఇప్పుడు అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తున్నాడు.అయితే.. తరచూ పాములు కరుస్తుండటం.. ఆసుపత్రి పాలవుతుండటంతో.. సుబ్రహ్మణం.. భార్యా ఇద్దరు పిల్లలున్న కుటుంబాన్ని పోషించడానికి నానా అవస్థలు పడుతున్నాడు. పాము కాటుకు గురైన ప్రతి సమయంలోనూ వైద్యం కోసం అయ్యే ఖర్చులు భరించలేక, కుటుంబ పోషణ భారంగా మారి ఇబ్బందులు పడుతున్నట్లు సుబ్రమణ్యం తెలిపాడు..మూడు రోజుల క్రితం కూడా బైరెడ్డిపల్లి మండలం కుమ్మరి కుంట గ్రామం సమీపంలోనే ఉన్న కోళ్ల ఫారం లో పని కోసం వెళ్లిన సుబ్రహ్మణ్యం ను పాము కాటేసిం ది. దీంతో ముచ్చటగా 103వ సారి పాముకాటుకు గురైన సుబ్రమణ్యంను భార్య, గ్రామస్తులు వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లడంతో అపాయం నుంచి బయట పడ్డాడు.. సుబ్రహ్మణ్య ంకు వైద్యం అందించే ఆసుపత్రి సిబ్బంది కూడా దయతో వైద్యం అందిస్తున్న పరిస్థితి నెలకొంది.ఇలా ఒంటి నిండా పాముకాట్లకు గురై తరచూ ఆసుపత్రిలో అడ్మిట్ అవుతున్న సుబ్రహ్మణ్యంను.. ఆసుపత్రి యాజమాన్యం కాస్త దయ తలచి వైద్య ఖర్చులు కూడా తక్కువగానే తీసుకుంటోంది.. అయితే.. సుబ్రహ్మణ్యంనే పాములు ఎందుకు కాటేస్తున్నాయో తెలియక కుటుంబసభ్యులు తలలు పట్టుకుంటున్నారు.. సుబ్రహ్మణ్యంను పాములు ఎందుకు టార్గెట్ చేస్తున్నాయి.. ఎందుకు అన్ని సార్లు కాటేశాయి ..? అనేది అంతుచిక్కని మిస్టరీగా మారిపోయింది.

# గేరు మార్చిన జగన్: కోటరీకి బ్రేక్- నాన్న బాటలో..



అమరావతి : సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాజయం నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వం కోలుకుంటోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం.. తీసుకుంటోన్న నిర్ణయాలపై ఉద్యమాలకు సిద్ధపడుతోంది.అటు పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయడంపైనా దృష్టి సారించింది. కార్యకర్తలు, ప్రజలతో మమేకం కావడానికి ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రాధాన్యత ఇస్తోన్నారు. ఈ దిశగా ఇప్పటికే ఓ కార్యాచరణ ప్రణాళికను సైతం రూపొందించుకున్నారాయన.బూత్ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడానికి ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం పని చేస్తోన్న నాయకులు, కార్యకర్తలతో వాటిని భర్తీ చేయనున్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను జనంలోకి తీసుకెళ్లే సామర్థ్యం ఉన్న వారిని ఆయా పదవుల్లో నియమించనున్నారు.ఎన్నికల ప్రచార సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ 6 హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందనే విషయంపై ఆందోళనలు కొనసాగించేలా భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకున్నారు. జనంపై మోపిన విద్యుత్ ఛార్జీల భారం, ధాన్యం సేకరణలో విఫలం కావడం, సేకరిస్తోన్న ధాన్యానికి కనీస మద్దతు ధర ఇవ్వకపోవడం వంటివి ఇందులో ఉన్నాయి.ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని విడుదల చేయకపోవడం వల్ల రాష్ట్రంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పడుతున్న ఇబ్బందులు, ఆరోగ్యశ్రీ పథకం సక్రమంగా అమలు కాకపోవడం వల్ల పేద కుటుంబాలు ఎదుర్కొంటోన్న సమస్యలపై ఇప్పటికే పోరాటం చేసిందా పార్టీ. దీన్ని మరింత ఉధృతం చేయబోతోంది.అదే సమయంలో- ప్రజలతో మమేకం కానున్నారు వైఎస్ జగన్. ప్రజా దర్బార్‌ను నిర్వహించనున్నారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజా దర్బార్ జరుగనుంది. దీనికి అవసరమైన ఏర్పాట్లు చకచకా పూర్తవుతున్నాయి. జనం రద్దీని క్రమబద్ధీకరించడానికి బ్యారికేడ్లను కట్టారు.ప్రస్తుతం ఈ ప్రజా దర్బార్- ఆయన సొంత నియోజకవర్గం పులివెందులకు మాత్రమే పరిమితమైన విషయం తెలిసిందే. పులివెందుల పర్యటనకు వెళ్లిన ప్రతీసారీ ఇడుపులపాయలో ప్రజా దర్బార్‌ను నిర్వహిస్తోన్నారు. నియోజకవర్గం, జిల్లా ప్రజలను కలుసుకుంటోన్నారు. రాయలసీమ నాయకులో భేటీ అవుతోన్నారు.ఇప్పుడు దీన్ని తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో నిర్వహించనున్నారు జగన్. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి తరలివచ్చే వారితో నేరుగా కలుసుకోనున్నారు. కూటమి ప్రభుత్వంపై వారి నుంచి ఫిర్యాదులను స్వీకరించనున్నారు. ఎలాంటి అపాయింట్‌మెంట్లు లేకుండా ముఖాయుఖి సమావేశం కానున్నారు.

# తిరుమలలో ప్రొటోకాల్ వీఐపీలకు మాత్రమే..!

అమరావతి : తిరుమలలో భక్తుల రద్దీ నెలకొంది. ఆదివారం నాడు 82,721 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 27,261 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 4.46 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది.వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో తొమ్మిది కంపార్ట్‌మెంట్లు భక్తులతో నిండిపోయాయి. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి 10 నుంచి 12 గంటల సమయం పట్టింది. కంపార్ట్‌మెంట్లు, క్యూ లైన్లల్లో ఉన్న వారికి టీటీడీ సిబ్బంది అన్నప్రసాదం, మజ్జిగ, మంచినీరు, అల్పాహారాన్ని పంపిణీ చేశారు.ఈ నెల 30వ తేదీన తెలుగు సంవత్సరాది ఉగాది పండగ. శ్రీ విశ్వావసు నామ ఉగాది పండగను అత్యంత వైభవంగా నిర్వహించడానికి టీటీడీ అధికారులు చర్యలు తీసుకుంటోన్నారు. అదే రోజున వేలాదిమంది భక్తుల సమక్షంలో శ్రీవారి ఆలయంలో ఉగాది ఆస్థానాన్ని శాస్త్రోక్తంగా చేపట్టనున్నారు.ఉగాది ఆస్థానాన్ని పురస్కరించుకుని శ్రీవారి ఆలయంలో ఈ నెల 25వ తేదీన మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కార్యక్రమం జరుగనుంది. ఆ రోజున ఆలయాన్ని శుద్ధి చేస్తారు అర్చకులు. ఆనంద నిలయం మొదలుకొని బంగారు వాకిలి, శ్రీవారి



ఆలయం లోపల ఉప ఆలయాలు, ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి.. తదితర అన్ని వస్తువులను నీటితో శుభ్రం చేస్తారు.ఈ సమయంలో స్వామివారి మూలవిరాట్టును వస్త్రంతో పూర్తిగా కప్పి వేస్తారు. సంవత్సరంలో నాలుగుసార్లు అంటే- ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం నాడు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ.శుద్ధి అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా ప్రోక్షణం చేస్తారు. అనంతరం స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేకపూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని మంగళవారం శ్రీవారి ఆలయంలో నిర్వహించే అష్టదళ పాదపద్మారాధన సేవను టీటీడీ రద్దు చేసింది. అలాగే ఈ నెల 30వ తేదీ ఆదివారం నాడు శ్రీవారి ఆలయంలో ఉగాది ఆస్థానాన్ని పురస్కరించుకుని సహస్ర దీపాలంకార సేవ మినహా అన్ని ఆర్జిత సేవలను రద్దయినట్లు టీటీడీ తెలిపింది.ఈ నెల 25, 30 తేదీల్లో ప్రొటోకాల్ పరిధిలోని వీఐపీలకు మాత్రమే బ్రేక్ దర్శనాలను కల్పిస్తామని టీటీడీ పేర్కొంది. 24, 29 తేదీల్లో వీఐపీ బ్రేక్ దర్శనాలకి సంబంధించి ఎటువంటి సిఫారసు లేఖలను స్వీకరించబోమని స్పష్టం చేసింది.

# ED Summons Lalu Prasad, Kin For Questioning In Land-For-Jobs Case



The Enforcement Directorate has summoned RJD president and former Bihar chief minister Lalu Prasad, his wife Rabri Devi and son Tej Pratap Yadav for questioning in the land-for-jobs money laundering case, official sources said on Tuesday.While Prasad, 76, has been asked to depose before the federal probe agency in Patna on Wednesday, his kin have been asked to appear on Tuesday. The statements of the three are to be recorded under the Prevention of Money Laundering Act (PMLA), the sources said.The sources, however, said that Prasad and his family members may not appear before the agency. Prasad and his younger son Tejashwi Yadav have been questioned by the ED in this case earlier. Last year, the ED filed a chargesheet in the case against Prasad's family members before a Delhi court, naming Rabri Devi and their daughters Misa Bharti and Hema Yadav as accused apart from some others.The probe pertains to the allegation that Prasad, during his tenure as the railway minister in the UPA-1 government at the Centre, indulged in corruption for the appointment of group D substitutes in Indian Railways during 2004-2009. According to a Central Bureau of Investigation (CBI) FIR, the candidates were told to "transfer land as a bribe" in return for jobs in the railways, the ED said in a statement earlier. The money laundering case is based on the CBI complaint."The family members of Lalu Prasad -- Rabri Devi, Misa Bharti and Hema Yadav -- who were made accused in the ED chargesheet, received land parcel(s) from the family of candidates (who were selected as group D substitutes in Indian Railways) for nominal amounts. "Hridyanand Chaudhary, another accused named in the chargesheet, is a former employee in the gaushala of Rabri Devi who had acquired property from one of the candidates and later transferred the same to Hema Yadav," the ED has said.Firms like A K Infosystems Private Limited and A B Exports Pvt. Ltd. were "shell" companies which received proceeds of crime for Prasad's family members, the agency said, adding that immovable properties were acquired in the name of the said companies by "front men". Later, the ED claimed, shares were transferred to Prasad's family members for nominal amounts.

# Bangladesh Slams US Spy Chief Gabbard's Remarks On Minority Persecution



The interim government of Professor Muhammad Yunus refuted US National Intellig ence Director Tulsi Gab bard's remarks on the alleged persecution of minority communities in Bangladesh saying her comments were "not based on any evidence or specific allegations"."They (Ga bbard's comments) paint an entire nation with a broad and unjustified brush," the chief adviser's office said on a verified Facebook post at around midnight Monday. It said Gabbard's statement in an Indian TV channel was "misleading and damaging to the image and reputation of Bangladesh, a nation whose traditional practice of Islam has been famously inclusive and peaceful and that has made remarkable strides in its fight against extremism and terrorism".The US spy chief, now in India, earlier on Monday said the "long-time unfortunate persecution, killing, and abuse of religious minorities like Hindus, Buddhists, Christians, and others has been a major area of concern for the US government and President Trump and his administration." In an interview with the TV channel, Gabbard alleged "persecution and killing" of religio us minorities in Bangladesh and that "the threat of Islamic terrorists" in the country was "rooted" in the "ideology and objective" to "rule and govern with an Islamist caliphate". She said, "The talks are just beginning between President Trump's new cabinet coming in and the Government of Bangla desh, but this continues to remain a central focus area of concern". But the chief adviser's office said groundlessly linking Bangl adesh to the idea of an "Islamist caliphate" undermined the hard work of countless Bangladeshis and their friends and partners around the world who were committed to peace, stability, and progress.It said Bangla desh "strongly condemns any efforts to link the country to any form of "Islamist calip hate'". "Political leaders and public figures should base their statements, especially about the most sensitive issues, on actual knowledge and take care not to reinforce harmful stereotypes, to fan fears and potentially even stoke sectarian tensions," Yunus's office said.Gabbard, who arrived in New Delhi on Sunday on a three-day visit, spoke about the ideology of an "Islamic Caliphate" and how extremist elements and terror groups globally aim for such an outcome. The Chief Adviser's office, however, said Bangladesh, like many countries around the world, faced challenges of extremism, "but it has continuously worked in partnership with the international community, including the US, to address these issues through law enforcement, social reforms, and other counterterrorism efforts"."In support of our shared global efforts to combat extremism and terrorism, the Interim Government of Bangladesh remains committed to engaging in constructive dialogue based on facts and on respect for the sovereignty and security of all nations," the statement read.

# Western Railway Tightens Safety With New Crowd Control Measures: Check The New Guidelines



In a bid to prevent crowding and ensure safety, Western Railway (WR) has devised an extensive plan, summarised in over 10 pages, detailing measures for crowd control at railway stations, according to a report by Hindustan Times (HT). The guidelines, which aim to improve crowd management and prevent untoward incidents, were announced following the recent stampede in Delhi and heavy crowding during past festivals at stations like Bandra Terminus, Surat, and Udhna.On March 17, Union Railway Minister Ashwini Vaishnaw discussed these measures in the Rajya Sabha, outlining the steps Indian Railways is taking to ensure safety. The plan includes the creation of additional infrastructure, holding areas, and the suspension of platform ticket sales, alongside strict entry and exit control points.The guidelines identify nine crucial aspects that need to be addressed to handle emergency situations effectively. These include the deployment of railway staff and police forces, such as the Railway Protection Force (RPF) and Government Railway Police (GRP), to oversee ticket counters, platforms, waiting rooms, and foot-over bridges (FOBs). They will be stationed at strategic points to monitor crowds and manage movement.Another key aspect of the plan is the establishment of holding areas, which are designed to accommodate up to 3,000 passengers at a time. These areas will be equipped with seating, lighting, fans, drinking water, and public address systems to direct the crowd. Automatic ticket vending machines (ATVMs) and ticket counters may also be set up in these zones.According to a WR official, passengers will be directed to these holding areas based on train schedules and crowd estimates. Ticket sales will be monitored closely, with reports sent to senior officials if there is a sudden increase in demand for a particular destination. The idea is to adjust measures proactively to handle potential large crowds. The plan also includes avoiding changes to platforms for arriving trains to minimise confusion.To further manage crowding, more ticket windows will be kept open during peak times, and it will be ensured that all ATVMs are functioning properly. Additionally, the sale of platform tickets will be suspended during festivals and holidays, as was the case during Holi from March 12 to 16 at stations like Mumbai Central, Bandra Terminus, Vapi, Valsad, Udhna, and Surat.In response to incidents like the stampede at Bandra Terminus last October, WR authorities have proposed that passengers queue under the supervision of security personnel when trains reverse into stations. This measure aims to prevent accidents and ensure passengers can board safely.A WR official explained that these guidelines are essential for better planning and management during peak times, ensuring the safety and comfort of passengers at all times.

# Heartbreaking: Tragic Accident In US Kills 3 Telangana People




..The Indian community and particularly the Telugu population travel to the United States with great aspirations and hopes to go further ahead in their careers. However, there are vocational incidents that put these lives to a tragic and unforeseen end.The same has happened with a Telugu family that has been staying in the United States, which has now succumbed to a tragic accident.A devastating car accident in Florida, USA, resulted in the deaths of three Telugu individuals. The victims were identified as Praneetha Reddy, her son Harveen, and Sunitha, all of them being natives of Telangana. Reportedly, the crash occurred when their vehicle lost control and overturned, leading to their immediate demise.Praneetha's husband, Rohith Reddy, who was behind the wheel at the time of the accident, along with their younger son, survived with minor injuries, while Praneetha and Harveen passed awayPraneetha Reddy was originally from Tekulapalli village in Kondurg Mandal, Ranga Reddy district, Telangana. She was married to Rohith Reddy from Siddipet, and the family had been residing in the US. The incident has left their hometown in deep sorrow, as residents mourn the tragic loss of their community members.The villagers and family and friends of the affected family are inconsolable here in Telangana as they're unable to bear this tragic news.

# Telangana Cracks Down on Social Media Betting Promotion



...In an assertive stance against the promotion of betting culture, the Telangana government has launched a vigorous campaign, spearheaded by esteemed IPS officer Sajjanar. Known for his public-focused approach, Sajjanar has initiated legal actions against individuals using their social media platforms to encourage betting activities. This crackdown has already seen popular figures like YouTubers Bayya Sunny Yadav and Harsha Sai facing charges laid by the Telangana police for their involvement in promoting betting applications.The Punjagutta police have further expanded this crackdown, booking 11 more social media influencers for similar offenses. Among those implicated are well-known personalities such as anchor Shyamala, Vishnupriya, Supritha, Ritu Chaudhary, Harshasai, Tasty Teja, Pareshan Boys Imran, Kiran Goud, Ajay, Sunny, and Sudheer. These individuals find themselves accused under Sections 318(4) of the BNS, alongside Sections 3, 3(A), and 4 of the Telangana State Gaming Act, and Section 66D of the IT Act, 2008. This legal action underscores the Telangana government's commitment to eradicating the promotion of gambling through social media.The onset of this legal battle against betting promotions on social media platforms stems from the influencers' assertions of earning significant money through gambling. Such claims have had a detrimental effect on the public, enticing many to partake in gambling, thereby risking financial stability and well-being. The government's response to this issue has been swift and decisive, aiming to curb the influence of betting culture among the masses.This campaign against betting is a commendable move by the Telangana government, showcasing their dedication to safeguarding public interests. The legal repercussions faced by the influencers serve as a stern warning to others about the serious consequences of promoting gambling. As the authorities proceed with their actions, it's clear that the drive to dissuade betting is gaining momentum, reflecting the government's firm stance on preserving societal values against the perils of gambling.

# US Customs Under Scrutiny for Targeting Indian Elderly Green Card Holders




In recent developments, the US Customs has been scrutinized for its harsh treatment of Indian elderly citizens at airports, compelling them to relinquish their Green Cards under duress. This practice has raised concerns among legal circles, highlighting a significant overreach by Customs and Border Protection (CBP) officers. Legal professionals emphasize that the authority to revoke a Green Card lies solely with an immigration judge, not with CBP personnel at the airport, suggesting a misuse of power targeting vulnerable seniors.The issue extends beyond mere procedural misconduct. A prevailing advisory among the Indian community, especially for Green Card holders, is to remain within the US for at least six months at a stretch or secure explicit approval for overseas travel. Unfortunately, under the prevailing administrative climate, obtaining such permissions is increasingly challenging. This situation has led to a concerning trend where many Indians are surrendering their Green Cards, driven by the stringent adherence to the six-month residency rule and the fear of unwarranted scrutiny upon their return.Also, the predicament for Green Card holders is exacerbated when they spend time outside the US. While the law identifies absences of more than 180 days as potential grounds for the abandonment of residency status, recent enforcement actions have cast a wider net, impacting even those who have been away for shorter periods. It's crucial for Green Card holders to be vigilant and informed about their rights and the current policies to navigate these trying times effectively."Holders of the Green Card must stay in the US for a minimum of six months, or obtain approval before leaving the country." However, securing such approval has become an uphill battle with the current government's stringent policies. This has resulted in an increasing number of Indians relinquishing their Green Cards, a move that legal experts argue could be avoided with better awareness and preparation.Given the current climate, it's advisable for Indian Green Card holders to limit international travel until the situation stabilizes. The targeted approach towards the elderly and the stringent enforcement of residency requirements underscore a broader issue of policy interpretation and enforcement that could have lasting implications for immigrants.In conclusion, the recent actions by the US Customs, particularly the targeting of Indian elderly and the stringent enforcement of residency rules for Green Card holders, call for a reassessment of travel plans and a deeper understanding of one's rights. Legal advice stresses the importance of not succumbing to pressure at airports and reminds that only an immigration judge has the power to revoke a Green Card. Amidst these challenges, it remains crucial for the Indian community to stay informed and prepared.

# Byocor Artificial Heart Offers New Hope for Heart Failure Patients



In an extraordinary leap in medical science, a titanium metal heart, known as the Byocor artificial heart, has been offering new hope to individuals with severe heart conditions. Remarkably, this device has successfully sustained a person's life for more than 100 days without the need for a human heart transplant immediately. This innovation emerges as a beacon of hope, especially when the availability of donor hearts remains scarce and the need for such organs far exceeds the supply.The Byocor artificial heart represents a significant breakthrough, providing an interim solution for patients awaiting heart transplants. Typically, the only recourse for a failing heart has been a transplant. However, the scarcity of donor hearts makes it a challenging prospect. This technological marvel has been implanted in six individuals worldwide, demonstrating its potential to bridge the gap until a donor becomes available. Notably, a 40-year-old Australian became the pioneer to live outside a hospital environment for over a month with this artificial heart.This device, crafted to mimic the human heart's function, was developed by Australian researcher Daniel Timms in response to his father's severe heart attack in 2001. Drawing inspiration from his father's profession as a plumber, Timms embarked on this innovative journey by utilizing pipes and valves from a hardware store. His dedication over 24 years has culminated in the creation of the Byocor, which has undergone successful animal testing and is now in human trials.The artificial heart's design is a marvel of engineering, featuring a single rotor that uses magnetic forces to float and rotate continuously, ensuring smooth and uninterrupted blood flow. Weighing just 650 grams, it can be accommodated within the chests of adults and children as young as 12 years. Importantly, the device is equipped with a smart controller that adjusts blood flow based on the patient's physical activity, enhancing its functionality and longevity.The implantation of the Byocor heart in the Australian patient marked a historic moment, allowing him to return home and lead a relatively normal life for 105 days. This period provided invaluable insights into how patients adapt to such a device outside the clinical setting. Impressively, the artificial heart functioned effectively without constant medical supervision, a testament to its reliability and potential as a life-saving tool.Paul Janz, who led the surgical team, emphasized the significance of this development, stating, "This device is paving the way for a new history in heart transplant surgery." The success of these implantations underscores the potential of the Byocor artificial heart to serve as an alternative for those lacking donor options or unwilling to endure the lengthy wait for a transplant.Currently, the Byocor artificial heart is not commercially available but shows promise in experimental trials. With an estimated 50,000 people requiring heart transplants annually worldwide and less than 6,000 receiving them, the demand for an alternative solution is urgent. This titanium heart offers a glimmer of hope to those in dire need, potentially revolutionizing the approach to treating severe heart conditions.In conclusion, the development and successful implantation of the Byocor artificial heart mark a significant milestone in medical science. It not only extends the lives of those with failing hearts but also represents a substantial advance in the quest for viable alternatives to heart transplants. As this technology progresses, it holds the potential to save thousands of lives, offering a lifeline to those awaiting a donor heart.

రాయల్ జర్నలిజం ROYAL JOURNLISAM










# పాకిస్థాన్‌ను వెంటాడుతోన్న దరిద్రం - ఈసారి కూడా అదే తంతు!



పాకిస్థాన్ క్రికెట్ కు దురదృష్టం వెంటాడుతోనే ఉంది. న్యూజిలాండ్ తో జరుగుతోన్నఐదు మ్యాచుల టీ20 సిరీస్ ను ఓటమితో ప్రారంభించిన పాక్ జట్టు.. ఇప్పుడు రెండో టీ20 మ్యాచ్ లోనూ పరాజయం పొందింది. ఐదు వికెట్ల తేడాతో ఓడిపోయింది. దీంతో న్యూజిలాండ్ 2-0 తేడాతో సిరీస్ లో ఆధిక్యం సంపాదించింది. ఫలితంగా పాకిస్థాన్ జట్టుపై సోషల్ మీడియాలో మళ్లీ ట్రోల్స్ మొదలయ్యాయి. కాగా, అంతకుముందు ఛాంపియన్స్ ట్రోఫీలోనూ దారుణ వైఫల్యంతో పాకిస్థాన్ లీగ్ స్టేజ్ నుంచి ఇంటి ముఖం పట్టిన సంగతి తెలిసిందే.

**ఆఖర్లో అతడు మెరుపులు.. :** ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 15 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 135 పరుగులు చేసింది. పాకిస్థాన్ బ్యాటర్లలో కెప్టెన్ సల్మాన్ అఘా 28 బంతుల్లో 4 పోర్లు, 3 సిక్స్ ల సాయంతో 6 పరుగులు చేశాడు. షాదాబ్ ఖాన్ 14 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్ ల సాయంతో 26 పరుగులు చేశాడు. చివర్లో షహీన్ 14 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్ సాయంతో 22 పరుగులు అదరగొట్టాడు. ఇక మిగతా వారు విఫలమయ్యారు. కివీస్ బౌలర్లలో జాకోబ్ డఫ్ఫీ, బెన్ సీర్స్, నీషమ్ ఇష్ సోదీ తలో రెండో వికెట్లు తీశారు.

**ఆ ఇద్దరు అదుర్స్.. :** అనంతరం లక్ష్య ఛేదనలో న్యూజిలాండ్ 13.1 ఓవర్లో 5 వికెట్లు కోల్పోయి 137 పరుగులు చేసింది. కివీస్ కు మంచి ఆరంభం దక్కింది. ఓపెనర్లు టిమ్ సీఫర్ట్ 22 బంతుల్లో 3 ఫోర్లు, 6 సిక్స్ ల సాయంతో 45 పరుగులు చేయగా... ఫిన్ అలెన్ 16 బంతుల్లో 1 ఫోర్, 5 సిక్స్ ల సాయంతో 38 పరుగులు చేశారు. వీరిద్దరు తొలి వికెట్ కు 66 పరుగులు జోడించారు. మార్క్ చాప్ మన్, డారిల్ మిచెల్, జేమ్స్ నీషమ్ నామమాత్రపు పరుగులు చేశారు. మిచెల్ హే, మైఖేల్ బ్రేస్ వెల్ నాటౌట్ గా నిలిచారు. పాకిస్థాన్ బౌలర్లలో హ్యారిస్ రౌఫ్ 2 వికెట్లు, తీయగా, మహ్మద్ అలీ, ఖుష్దిల్ షాన్, జహ్నాద్ ఖాన్ తలో వికెట్ తీశారు.

**వర్షం అంతరాయం :** పాకిస్థాన్ - న్యూజిలాండ్ మధ్య జరిగిన ఈ రెండో టీ20 మ్యాచ్ కు వర్షం అంతరాయం కలిగించింది. దీంతో దాదాపు 15 ఓవర్లకు మ్యాచ్ ను కుదించారు నిర్వహాకులు.

# రోహిత్ పద్ధతి మార్చుకో.. మంచిది కాదు : గంగూలీ వార్నింగ్!



కెప్టెన్ రోహిత్ శర్మపై భారత మాజీ క్రికెటర్ గంగూలీ అసంతృప్తి వ్యక్తం చేశాడు. టెస్ట్ క్రికెట్ లో అతడి ప్రదర్శన అంతగా బాగోలేదని, దానిపై హిట్‌మ్యాన్ చాలా లోతుగా ఆలోచించాల్సిన అవసరం ఉందని చెప్పాడు. అలానే టెస్ట్ క్రికెట్ లో టీమిండియా ప్రదర్శన కూడా అసంతృప్తికరంగా ఉందని అన్నాడు. ఇంగ్లాండ్ తో జరగనున్న ఐదు టెస్టుల సిరీస్ లో భారత జట్టు గొప్పగా రాణించాలంటే, రోహిత్ శర్మ ఫామ్ కీలకంగా మారనుందని అభిప్రాయపడ్డాడు.

**రోహిత్ అలా చేయాలి...:** "గత నాలుగైదేళ్లుగా రెడ్ బాల్ క్రికెట్ లో రోహిత్ శర్మ ఫామ్ నన్ను ఆశ్చర్యానికి గురి చేసింది. అతడు ఇప్పటివరకు ఏం చేశాడో.. అంతకన్నా ఎక్కువగా, బాగా ఆడగల సామర్థ్యం ఉంది. రోహిత్ ఈ విషయంపై బాగా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఇంగ్లాండ్‌తో ఆడబోయే ఐదు టెస్టు మ్యాచులు కీలకం. ఆస్ట్రేలియాలో ఎదురైన కఠిన పరిస్థితులే ఇంగ్లాండ్‌లో కూడా ఎదురౌతాయి. కాబట్టి అతడు టెస్టుల్లో రాణించడం టీమిండియాకు అవసరం. వన్డే క్రికెట్‌లో ఎలాగో అతడు అద్భుతమైన ప్లేయర్." అని గంగూలీ పేర్కొన్నాడు.

**అది చాలా ముఖ్యం.. :** "నాయకత్వం అనేది చాలా ముఖ్యం. రోహిత్ శర్మ అద్భుతమైన కెప్టెన్. ఎందుకంటే అతడు టీమిండియాకు, ఐపీఎల్‌లో ముంబయి ఇండియన్స్‌కు కెప్టెన్ గా వ్యవహరించినప్పుడు నేను కొన్ని విషయాలను నోటీస్ చేశాను. పైగా నేను చాలా మ్యాచ్‌లకు భారత జట్టుకు నాయకత్వం వహించాను. అందుకే ఓ కెప్టెన్‌లోని లక్షణాలను నేను గమనించగలను. వైట్‌బాల్ క్రికెట్‌లో అతడు సాధించిన ఘనతలు చూసి నేను ఆశ్చర్యపోలేదు. మరి టెస్టు క్రికెట్‌లో కూడా అతడు ఇలానే రాణిస్తాడా లేడా అనేది తెలీదు. కానీ అతడు నా మాటలు వింటుంటే.. టెస్టుల్లో జరుగుతోన్న పరిణామాలకు అతడు బాధ్యత తీసుకోవాలి. ఇంగ్లాండ్‌లో జరగనున్న ఐదు టెస్టుల సిరీస్‌లో బాగా రాణించేందుకు మార్గాన్ని అన్వేషించాలి. ఎందుకంటే ఈ సిరీస్ ఎంతో కీలకం కానుంది. అలాగే టెస్టుల్లో టీమిండియా బాగా రాణించాలంటే, రోహిత్ బాగా రాణించాలి." అని గంగూలీ చెప్పుకొచ్చాడు.కాగా, గత ఐదు నెలల్లో టీమిండియా... బంగ్లాదేశ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాతో 10 టెస్టు మ్యాచులు ఆడగా.. అందులో మూడు మాత్రమే గెలిచింది. బంగ్లాదేశ్‌ను 2-0తో ఓడించిన భారత జట్టు.. న్యూజిలాండ్ చేతిలో వైట్‌వాష్‌కు గురైంది. అలానే బోర్డర్- గావస్కర్ ట్రోఫీలో మొదటి మ్యాచ్ తప్ప.. అన్నింట్లో ఓడిండి. 1-3తో తేడాతో ట్రోఫీని కోల్పోయింది. ఇక జూన్‌లో ఇంగ్లాండ్‌తో ఐదు టెస్టుల సిరీస్ ఆడనుంది.

# అనుష్క 'ఘాటి' - సౌండ్ లేదేంటి?



సాధారణంగా హీరోయిన్స్ ఒక బిగ్ హిట్ పడితే ఆ తరువాత మరింత స్పీడ్ పెంచుతారు. కానీ అనుష్క బాహుబలి అనంతరం కాస్త స్లో అవ్వడం విశేషం. స్టార్ హీరోల రేంజ్ లో క్రేజ్ ఉన్నా కూడా ఆమె తొందరపడకుండా కంటెంట్ ఉన్న మంచి సినిమాలను సెలెక్ట్ చేసుకుంటోంది. టాలీవుడ్‌లో సూపర్ స్టార్ హీరోయిన్‌గా రాణించిన అనుష్క శెట్టి, తన విభిన్నమైన కథా ఎంపికలతో ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నారు. ఇక కొన్నాళ్లుగా సినిమాలకు గ్యాప్ ఇచ్చిన అనుష్క, 2023లో 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి'తో మళ్లీ ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకున్నారు.ఇక ఆ తర్వాత ఆమె ప్రకటించని సినిమా, 'ఘాటి'. ఈ సినిమా క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో రూపొందుతోంది. గతంలో వీరిద్దరి కలయికలో వచ్చిన 'వేదం' టాలీవుడ్‌లో ఓ క్లాసిక్ మూవీగా నిలిచింది. 15 ఏళ్ల తర్వాత మళ్లీ ఇదే కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమా పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా ఈ చిత్రంలో అనుష్క నెవ్వర్ బిఫోర్ రోల్ లో నటించబోతున్నారని, ఆమె పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుందని టాక్ వినిపిస్తోంది.ఇక విక్రమ్ ప్రభు ఇందులో కీలక పాత్ర పోషిస్తున్నాడు. తమిళ ఇండస్ట్రీలో మంచి నటుడిగా పేరు తెచ్చుకున్న విక్రమ్ ప్రభు, ఈ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరవ్వనున్నాడు. ఇదిలా ఉండగా, ఈ సినిమా విడుదలపై అనేక రకాల రూమర్లు వస్తున్నాయి. మేకర్స్ ఏప్రిల్ 18న సినిమాను విడుదల చేయనున్నట్లు ప్రకటించినా, ఇప్పటి వరకు ప్రమోషన్లు ప్రారంభించలేదు. దీంతో సినిమా వాయిదా పడే అవకాశముందని టాలీవుడ్ వర్గాల్లో వార్తలు వస్తున్నాయి.సాధారణంగా అనుష్క సినిమాలకు ప్రీ రిలీజ్ హైప్ ఉండటం సహజం. కానీ 'ఘాటి' విషయంలో ఇప్పటి వరకు టీజర్, ఒకట్రెండు పోస్టర్లను మినహా ప్రామోషన్ల జాడ కనిపించకపోవడంతో ఈ అనుమానాలు మరింత బలంగా మారాయి. భారీ అంచనాలున్న ఈ సినిమా విడుదల వాయిదా వేస్తారా లేక మేకర్స్ ఒక్కసారిగా ప్రమోషన్లను స్టార్ట్ చేసి అనుకున్న తేదీకే రిలీజ్ చేస్తారా అన్నది ఆసక్తిగా మారింది.క్రిష్ సినిమాలు సాధారణంగా విజువల్‌గా రిచ్‌గా ఉంటాయి. పీరియాడికల్ సినిమాలు, పవర్‌ఫుల్ ఫిమేల్ లీడ్ క్యారెక్టర్లను హైలైట్ చేసే విధంగా ఆయన సినిమాలు రూపొందుతాయి. ఇదే ఫార్మాట్‌లో 'ఘాటి' కూడా ఉంటుందని భావిస్తున్నారు. క్రిష్ కూడా ఈ సినిమాతో తప్పనిసరిగా స్ట్రాంగ్ హిట్ అందుకోవాల్సిన అవసరం ఉంది. హరిహర వీరమల్లు ఆలస్యం అవుతుండడంతో ఆయన తప్పుకుని మరి ఈ సినిమా స్టార్ట్ చేశారు. మరి సినిమా హడావుడి ఎప్పుడు స్టార్ట్ అవుతుందో చూడాలి.

# తమన్నాకి ఆ బాధ ఏం లేదా?



మిల్కీ బ్యూటీ తమన్నా ఇటీవల బ్రేకప్ వార్తలతో ఎక్కువగా మీడియాలో నిలిచిన విషయం తెల్సిందే. దాదాపు రెండేళ్ల పాటు నటుడు విజయ్ వర్మతో ప్రేమలో ఉన్న తమన్నా ఇటీవల విడిపోయిందనే వార్తలు వస్తున్నాయి. వివాహం విషయంలో ఇద్దరి మధ్య భిన్న అభిప్రాయాల కారణంగా విడిపోయారు అనే వార్తలు వచ్చాయి. అసలు విషయం ఏంటి అనేది ఆ ఇద్దరిలో ఏ ఒక్కరూ క్లారిటీ ఇవ్వలేదు. మొత్తానికి ఇద్దరూ మొన్నటి వరకు ప్రేమలో ఉన్న విషయం నిజం, ఇటీవల బ్రేకప్ అయిన మాట వాస్తవం అంటూ జాతీయ మీడియాలోనూ ప్రముఖంగా కథనాలు వస్తున్నాయి. సెలబ్రెటీ లైఫ్ స్టైల్‌ను గమనించే పలువురు మీడియా వారు సైతం తమన్నా, విజయ్ వర్మ బ్రేకప్‌ను ధృవీకరించారు.బ్రేకప్ వార్తలపై తమన్నా, విజయ్ వర్మలు స్పందించలేదు. ప్రస్తుతం ఇద్దరి సన్నిహితులు వీరిని మళ్లీ కలిపేందుకు ప్రయత్నాలు చేస్తున్నారనే వార్తలు సైతం వస్తున్నాయి. ఇటీవల ఒక సెలబ్రిటీ నిర్వహించిన హోలీ వేడుకలో విడి విడిగా హాజరు అయ్యారు. ఇద్దరి మధ్య మొహం మొహం చూపించుకోలేనంత గొడవలు జరగలేదని, కనుక ప్యాచప్‌కి అవకాశం ఉందని కొందరు అంటున్నారు. ఇదే సమయంలో తమన్నా ఏమాత్రం బాధ లేకుండా వరుసగా కొత్త ప్రాజెక్ట్‌లకు ఓకే చెబుతూ వస్తోంది. సాధారణంగా బ్రేకప్ కారణంగా హీరోయిన్స్ కాస్త డిప్రెషన్‌కి గురి అవుతారు. కనీసం ఆరు నెలల పాటు కొత్త ప్రాజెక్ట్‌లపై ఆసక్తి చూపించరని టాక్ ఉంది. కానీ తమన్నా మాత్రం ఇటీవల కొత్త ప్రాజెక్ట్‌కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.బాలీవుడ్‌లో అజయ్ దేవగన్‌తో కొత్త సినిమాకు తమన్నా ఎంపిక అయిందనే వార్తలు వస్తున్నాయి. తమన్నా ఇప్పటికే పలు హిందీ సినిమాల్లో నటించింది. హీరోయిన్‌గా మరింత కాలం కొనసాగడం కోసం తమన్నా ప్రయత్నాలు చేస్తుంది. అందుకే వచ్చిన ప్రతి అవకాశంను సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశంతో కమిట్ అవుతూ వస్తోంది. అజయ్ దేవగన్ సినిమాకు ఇటీవలే ఓకే చెప్పింది. బ్రేకప్ అయి కొన్ని వారాలు కూడా కాకుండానే కొత్త సినిమాకు ఓకే చెప్పిన తమన్నా అందరినీ ఆశ్చర్యపరిచింది. బ్రేకప్ బాధ పెద్దగా మనసులో పెట్టుకోకుండా తమన్నా నార్మల్‌గానే తన కెరీర్‌లో ముందుకు వెళ్తుంది. పైగా బ్రేకప్ తర్వాత కెరీర్ విషయంలో మరింత సీరియస్‌గా తమన్నా ఉన్నట్లు తెలుస్తోంది.తెలుగులో తమన్నా ప్రస్తుతం ఓదెల 2 సినిమాలో నటిస్తోంది. గత సంవత్సరం పలు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన తమన్నా ఈ సారి మాత్రం ఓదెల 2 మాత్రమే ఇప్పటి వరకు చేస్తుంది. ఇటీవల అజయ్ దేవగన్ సినిమాకు కమిట్ అయింది. మరో వైపు వెబ్ సిరీస్ కి సంబంధించిన చర్చలు సైతం జరుగుతున్నాయని సమాచారం అందుతోంది. మొత్తానికి విజయ్ వర్మ తో బ్రేకప్ విషయంలో తమన్నా తెగ ఇబ్బంది పడి పోకుండా కెరీర్ పరంగా సాఫీగా ముందుకు సాగాలని నిర్ణయం తీసుకోవడం అభినందనీయం. కొందరు బ్రేకప్ కావడంతో డిప్రెషన్‌లోకి వెళ్లి కెరీర్‌ను నాశనం చేసుకుంటారు. కానీ తమన్నా మాత్రం అలా చేయకుండా మెచ్యూర్డ్‌గా ఆలోచిస్తుందని ఆమె సన్నిహితులు అభినందిస్తూ సోషల్ మీడియాలో కామెంట్ చేస్తున్నారు.

# రన్యారావు స్మగ్లింగ్ కేసులో తెలుగు నటుడు ఎవరు?



కన్నడ నటి రన్యారావు బంగారం స్మగ్లింగ్ కేసులో తీగ లాగితే డొంకంతా కదులుతున్న సంగతి తెలిసిందే. రన్యారావు పెళ్లి వీడియో గెస్టుల్ని కూడా పోలీసులు పరిశీలించి వారిపై ఆరాలు తీస్తున్నారు. దుబాయ్ నుండి 14.2 కిలోల బంగారాన్ని అక్రమంగా రవాణా చేసినందుకు బెంగళూరు విమానాశ్రయంలో అరెస్టయిన రన్యా రావు (33), తన సహచరుడు, నిందితుడు అయిన తెలుగు నటుడి అమెరికా పాస్‌పోర్ట్‌ను ఉపయోగించి తనిఖీల్లో దొరక్కుండా బంగారాన్ని తప్పుడు విధానంలో రవాణా చేసారని దర్యాప్తులో తేలింది.వారం క్రితం రన్యా రావుకు బెయిల్ విచారణ సందర్భంగా ప్రత్యేక కోర్టులో సమర్పించిన పత్రాలలో, ఆమెను అరెస్టు చేసిన ఏజెన్సీ డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డిఆర్.ఐ) - దుబాయ్ కస్టమ్స్ డిక్లరేషన్లలో ఆమె బంగారాన్ని జెనీవాకు తరలిస్తున్నట్లు చెప్పుకున్నారని పేర్కొంది. బెంగళూరు విమానాశ్రయంలో అరెస్టు అయిన తర్వాత రన్యారావు నివాసంలో లభించిన రెండు దుబాయ్ కస్టమ్స్ డిక్లరేషన్ పత్రాలు - 13 నవంబర్ 2024 , 20 డిసెంబర్ 2024 తేదీలతో ఆమె జెనీవాకు బంగారాన్ని రవాణా చేస్తున్నట్లు దుబాయ్‌లో ఆమె పేర్కొన్నట్లు తెలుస్తోంది. అయితే జెనీవా బదులుగా బంగారాన్ని భారతదేశానికి తరలించారని బెయిల్ పిటిషన్‌ను వ్యతిరేకించిన డిఆర్ఐ పత్రాలలో పేర్కొన్నారని జాతీయ మీడియా కథనాలు వెలువరించింది.ఆర్థిక నేరాలకు సంబంధించిన ప్రత్యేక మేజిస్ట్రేట్ కోర్టు మార్చి 14న రన్యా రావు బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించింది. ఇప్పుడు రన్యా బెయిల్ కోసం సెషన్స్ కోర్టును ఆశ్రయించింది. మరోవైపు తెలుగు నటుడు బెయిల్ కోసం ఆర్థిక నేరాల కోసం ప్రత్యేక మేజిస్ట్రేట్ కోర్టును ఆశ్రయించారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM